



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 1 మే 2025 పేజీలు 11

## మహాత్మా శ్రీ బసవేశ్వర్ చూపిన మార్గంలో

# ప్రజలు నడవాలి

### రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సమాజంలో ఉన్న ఆనేక మూఢాచారలను పారద్రోలి కుల,మతరహిత సమాజాన్ని నిర్మించడానికి కృషి చేసిన ప్రముఖ సంఘ సంస్కర్త శ్రీ బసవేశ్వర్ అని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం మహాత్మా శ్రీ బసవేశ్వర్ 892 జయంతిని పురస్కరించుకుని ట్యాంక్‌బాండ్‌వద్ద శ్రీ బసవేశ్వర విగ్రహానికి జహీరాబాద్ ఎం.పి. సురేష్ షట్కార్‌తోకల్సి రాష్ట్ర మంత్రి బసవేశ్వర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో సమాజంమీద అవగాహన కల్పించిన మొదటి గురువు బసవేశ్వరుడని, ఆయన జగత్ గురువుఅని, ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సర్వేజనా సుఖినోభవంతు అందరు బాగుండాలని,అందరూ పరస్పరం గౌరవించు కుంటూవారు ఇచ్చిన శాంతి సందేశం పాటించినట్లయితే ఏక్కడ ఉద్రిక్త వాతావరణలు ఉండదన్నారు. బసవేశ్వరుడి చరిత్ర తెలుసుకునే విధంగా ఉండాలని ఆకాంక్షిస్తూ బసవేశ్వరుడి జీవిత చరిత్ర ఈ తరానికి తెలుపవల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి. సురేష్ షట్కార్,బి.సి. సంక్షేమ శాఖ ఎం. చంద్రశేఖర్,ఉప సంచాలకులు జి. ఆశన్న,లింగాయత్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దర్జాగా అక్రమ నిర్మాణాలు..!

### - పట్టించుకోని అధికారులు



హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలో అక్రమ కట్టడాలు వుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. పైరవీకారుల అండదండలతో అనుమతులు లేకుండానే దర్జాగా షెడ్లు నిర్మిస్తున్నారు. ఇష్టారీతిగా నిర్మాణాలు చేపడుతున్నా టౌన్ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. పైగా కొంత మంది సిబ్బంది చేతివాటం, పైరవీకారుల వల్ల అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయన్న ఆరోపణలున్నాయి.

**రాత్రికి రాత్రే నిర్మాణం..** మనసురాబాద్ డివిజన్ హయత్ నగర్ పరిధిలోని విజయనగర్ కాలనీ కమాన్ పక్కనే అనుమతులు హయత్ నగర్ డివిజన్ అమంగల్ హయత్ నగర్ పాత రోడ్డు లేకుండా షెడ్డు నిర్మిస్తున్నారు. ఇదే విషయమై స్థానికులు అధికారులకు తెలుపగా, వారు ఇప్పటివరకు పట్టించుకోలేదు. కానీ, షెడ్డు నిర్మాణం మాత్రం రాతక్రి రాత చేపట్టారు. దీంతో అక్రమంగా నిర్మిస్తున్న ఈ నిర్మాణంలో అధికారుల చేతులు తడిశాయని, అందుకే వారు చూసీ చూడనట్లుగా వ్యవహరించారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## భూభారతిపై అవగాహన పెంచుకోవాలి

- ఎమ్మెల్యే గాంధీ,ఆర్డీఓ వెంకట్ రెడ్డి
- శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో భూభారతిపై అవగాహనా సదస్సు
- పాల్గొన్న తహసీల్దార్,కార్పొరేటర్లు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : భూ భారతి చట్టం - 2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.బుధవారం శేరిలింగంపల్లి జోన్ జోనల్ కార్యాలయంలో భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గాంధీ,రంగారెడ్డి జిల్లా ఆర్డిఓ వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ అవగాహనా సదస్సులో తహసీల్దార్ వెంకారెడ్డి, రెవెన్యూ సిబ్బంది కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ ,హమీద్ పటేల్ , దొడ్ల వెంకటేష్ గౌడ్ ,జగదీశ్వర్ గౌడ్ , నార్నె శ్రీనివాసరావు ,ఉప్పలపాటి శ్రీకాంత్ లు పాల్గొన్నారు. మిగతా 2లో

'మే'డే శుభాకాంక్షలు
తమ హక్కుల కోసం రక్తం చిందించి, పోరాడి సాధించిన కార్మిక సోదరులందరికీ 'మే'డే శుభాకాంక్షలు

గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్
కార్పొరేటర్ . హిమాయత్ నగర్

# భూభారతిపై అవగాహన పెంచుకోవాలి





**మొదటి పేజీ తరువాయి :** అనంతరం వారు మాట్లాడుతూ రైతులందరు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని అవుడే భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు.దీని ద్వారా అన్నిరకాల భూసమస్యలు పరిష్కరించడమే కాకుండా వారికి భూధార్ కార్డును కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. కొత్త చట్టం ప్రకారం కింది స్థాయి అధికారుల వద్ద తప్పు జరిగితే పైస్థాయి అధికారులు న్యాయం చేసే అవకాశం ఉందన్నారు. అలాగే ధరణిలో లేని అనేక వెసలుబాట్లు భూభారతిలో ఉన్నాయన్నారు. మండల స్థాయిలో ప్రజలకి చట్టం పై అవగాహన తెచ్చేందుకు మండలాలలో ప్రజలకి సమస్యలు ఎలా పరిష్కరించాలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ధరణిలో చాలా సమస్యలు పరిష్కరించలేనివి ఉన్నాయని ప్రతి సమస్యని కలెక్టర్ ద్వారా గానీ కోర్టు ద్వారా గానీ పరిష్కరించే విధంగా ఉండేదని ప్రతి ఒక్కరు గ్రామం నుండి జిల్లాకు వచ్చి సమస్య పై దరఖాస్తు ఇవ్వాలంటే ప్రజలకి చాలా ఇబ్బందిగా ఉండేదని కానీ భూ భారతి చట్టం ద్వారా అధికారం వికేంద్రీకరణ జరుగుతుందని అన్నారు.కొత్త భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంతడ్డి ,రెవెన్యూ శాఖ మంత్రి.పొంగులేటి శ్రీనివాస్రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది ఆర్ఐలు చంద్రారెడ్డి, శ్రీనివాస్ ,అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూల్బాగ్ హౌజింగ్ కాలనీలో అక్రమంగా తిష్టవేసిన వారిని ఖాళీ చేసి ఇళ్ళను సీజ్ చేసిన నాంపల్లి మండల తహసిల్దార్ ఎం. ప్రేమ్కుమార్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నాంపల్లి మండలం బషీర్బాగ్లోని పూల్బాగ్లోగల జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం. హౌజింగ్ కాలనీలో అక్రమంగా 33 ఫ్లాట్లను ఆక్రమించిన ఆక్రమణదారుల ఇళ్ళను నాంపల్లి మండల తహసిల్దార్ ఎం. ప్రేమ్కుమార్ ఆధ్వరయలో ఖాళీ చేయించారు. ఈ సందర్భంగా జె.ఎన్.ఎన్.యూ.ఆర్.ఎం. హౌజింగ్ కాలనీలో మొత్తం 608 ఫ్లాట్లను నిర్మించడం జరిగిందని,వాటిలో 33 ప్లాట్లు అక్రమంగా ఆక్రమిణదారులచే ఆక్రమించినట్లు గుర్తించడం జరిగిందని,అట్టి ప్లాట్లను మంగళవారం తమ కార్యాలయ సిబ్బందితోకల్సి ఇళ్ళను ఖాళీ చేయించి,వాటిని సీజ్ చేయడం జరిగిందన్నారు. ఏవరైన సీజ్ చేసిన ఇళ్ళలోకి వెళ్ళితే,వారిమీద క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, ఖాళీగానున్న ఈ ఇళ్ళను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో భర్తీ చేస్తారని,ఏవరైనా ఇట్టి ఇళ్ళను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసిల్దార్ విశ్వేశ్వర్,సీనియర్ అసిస్టెంట్ అశ్విన్కుమార్, వి.ఆర్.ఓ. పి. నరేష్,సర్వేయర్ శేషుకుమార్,వి.ఆర్.ఓ. నరేష్, శేఖర్ ఇతర మండల సిబ్బంది పాల్గొన్నారు.

## భ్రమరాంబా మల్లికార్జున స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ మహొత్సవంలో కార్పొరేటర్

హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్, జడ్జస్ కాలనీ ఫేస్–1లో భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి వునః ప్రతిష్టాపన, నూతన విజయ దుర్గ ఆంజనేయ నవగ్రహ మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భ్రమరాంబా మల్లికార్జున స్వామి వునః ప్రతిష్టాపన, దేవాలయ నిర్మాణం శివయ్య చల్లని ఆశీస్సులతో ఎంతో ఐక్యంగా ఉండి పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి స్థానిక కాలనీ వాసులు ఒక పండుగ వాతావరణంగా బృహత్తరమైన దైవకార్యం చేపట్టడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు. అనంతరం శివాలయం ఎదురుగా ఉన్న గోశాలలో గోమాతలకు పశుగ్రాసం వేశారు.



## చర్లపల్లి రైల్వే టర్మినల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా



కాప్రా: కాప్రా, మేజర్ న్యూస్: చర్లపల్లి రైల్వే టర్మినల్ లో మౌలిక సదుపాయాలు వెంటనే కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పల్ మాజీ శాసనసభ్యుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ జనవరిలో ప్రారంభించిన ఈ రైల్వే టర్మినల్ ను సమస్యలు స్వాగతం పలుకుతున్నయని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైల్వే టర్మినల్ పరిసర ప్రాంతాలలో వౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రయాణికులను వెంటాడుతున్న ట్రాఫిక్ సమస్య, రోడ్డు విస్తీర్ణం యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రను విడలని సుమారు 450 కోట్లతో ఎర్పాటు చేసిన రైల్వే టర్మినల్ కు రాష్ట్ర ప్రభుత్వం ప్రయాణీకులకు కనీస కల్పించక పోవడం సిగ్గుచేటని అన్నారు.కనీసం వీధిలైట్లు బస్సు సౌకర్యం వంటి కనీస వసతులను కూడా మెరుగుపరచలేదని పెద్దగా చేశారు ఈ కార్యక్రమంలో కొమ్ము నర్సింగ్ రావు, డి నాదం, ఆనంద్ గౌడ్,చర్ల ప్రభాకర్, లక్ష్మణ్ గౌడ్, దేవసాని బాలచందర్,గణేష్ ముదిరాజ్, నాగమణి రామకృష్ణ,గణేష్ గౌడ్, రాజు ముదిరాజ్ ,రామ్ ప్రదీప్ ,గోపాల్ గౌడ్, అప్పినాయి గొల్ల శ్రీనివాస్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పదో తరగతి ఫలితాలలో శ్రీనిధి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు విజయఢంకా




కొండాపూర్,మేజర్ న్యూస్ : పదో తరగతి ఫలితాలలో కొండాపూర్ శ్రీనిధి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు విజయఢంకా మోగించారు. ఈ పాఠశాలకు చెందిన పి.కీర్తన 575 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచింది..బి.శ్రీనిధి 557, కె.ఎక్విత్ 549 , బి.చరణ్ 549, జి.సూర్య వినయ్ 546, సుమిదాస్ 545, ఏం.జస్వంత్ 534 పి.అక్షిత 531 ,సిహెచ్ మణికంఠ 527 , టి.గౌతమ్ 527 ,పి.మేఘన వైష్ణవి 526 జి.కీర్తన 518మార్కులు సాధించి సత్తా చాటారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

## పదవ తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన త్రివేణి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణలో బుధవారం ప్రకటించిన పదవ తరగతి 2024-25 ఫలితాలలో చింతల్ త్రివేణి బ్రాంచ్ నుండి భరత్ రాథోడ్ 590, శ్రీహిత 583, విద్య చైత్ర 577, అమృత 576, శ్రీశాంత్ 575 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించారు. అలాగే 17 మంది స్టూడెంట్స్ 550కి పైగా మార్కులు సాధించారు. 57 మంది స్టూడెంట్స్ 500కి పైగా మార్కులు మొత్తంగా 100శాతం ఫలితాలు సాధించారని స్కూల్ ప్రతినిధులు సి ఆర్ ఓ వెంకట్ రావు, సి ఎస్ ఓ సుబ్బా రావు ఒక ప్రకటనలో తెలియజేసారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ శివ కీర్తన మాట్లాడుతూ త్రివేణి స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ వీరేంద్ర చౌదరి సారథ్యంలో ఇంతటి ఘన విజయానికి కృషి చేసిన విద్యార్థిని, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ఇంచార్జిలకు, ఇతర సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహాత్మా బసవేశ్వర్ ఆశయాల ప్రకారం అందరు నడుచుకోవాలి

### జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా శ్రీ బసవేశ్వరుడి ఆశయాలకు అనుగుణంగా నేటితరంవారు నడుచుకోవాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ డా. జి. ముకుందరెడ్డి అన్నారు. బుధవారం మహాత్మా శ్రీబసవేశ్వర 892 జయంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో బి.సి. సంక్షేమ శాఖ ఆధ్వరయలో నిర్వహించిన కార్యక్రమంలో బసవేశ్వర చిత్రపటానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బసవేశ్వరుడు ఆశయాల ప్రకారం అందరు నడుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ సికింద్రాబాద్లో చదువుతున్న విద్యార్థులు ఇంటర్మీడియేట్ వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన బి.నందు, జె. కేదారినాథ్, ఎం. శివకుమార్లకు ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించి, మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తిరుపతి,ఎం. రాధికలనుకూడ ఆయన ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించారు.

# సంస్థాగత బిజెపి నిర్మాణమే మన ధ్యేయం - మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పోలింగ్ బూత్ వారిగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ అదిష్టానం సూచించిన అన్ని పార్టీ కార్యక్రమాలను సమీష్టిగా విజయవంతం చేయాలని కూకట్ పల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి మాధవరం కాంతారావు అన్నారు. భారతీయ జనతా పార్టీ బాలాజీ నగర్ డివిజన్ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం బుధవారం ఆ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ నగర్ డివిజన్ ప్రత్యేక ఇంచార్జ్ జి.శేఖర్, అతిథిగా మాదవరం కాంతారావు హాజరై సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ త్వరలోనే జాతీయ అధ్యక్షుడు తెలంగాణ నూతన రథసారథిని ప్రకటిస్తారని తదనుగూణంగా ఇప్పటికే కార్యాచరణ రూపుదిద్దుకుందని పేర్కొన్నారు. అనంతరం కాంతారావు మాట్లాడుత శక్తి కేంద్రం ఇంచార్జీలు పోలింగ్ బూత్ అధ్యక్షులు వీలైనంత త్వరగా పోలింగ్ బూత్ కమిటీలను పూర్తి చేయాలని సూచించారు. ఈ విషయంలో కేంద్ర రాష్ట్ర నాయకత్వం దృష్టి సారించిందని అన్నారు.. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలకు ఇవి దోహదపడతాయని ఆయన అన్నారు. మేడ్చల్ అర్బన్ జిల్లా శాఖ సూచన మేరకు అసెంబ్లీ పరిధిలోని అన్ని డివిజన్లకు నూతన అధ్యక్ష ప్రకటనకు సంబంధించిన కార్యాచరణ వేగవంతమైందని అతి త్వరలోనే ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను పార్టీ హైకమాండ్ ప్రకటించనున్నట్లు తెలిపారు. ఇక పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం అనుసరిస్తున్న యుద్ధ తీరును గోప్యతగా ఉంచాలని అన్నారు. సోషల్ మీడియాలో సత్యదూరమైన ప్రచారాలను మానుకోవాలని, ఇది మన దేశ భద్రతకు సంబంధించిన అంశమని దేశ పౌరులందరూ బాధ్యతగా వ్యవహరిస్తూ ఉగ్రవాదాన్ని సమూలంగా ప్రక్షాళన చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న భారత ప్రభుత్వానికి అండగా నిలవాలని ఈ సందర్భంగా కాంతారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వినోద్ కుమార్, వెంకటేశ్వర్ రెడ్డి, భగవంత్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, సత్యనారాయణ, అనీల్, సంతోష్, శ్రావణ్, వేణు గోపాల్, రాములు, సూరి బాబు, ప్రేమ్, గణేష్, వేంకటరమణ, కల్యాణ్, శ్రీనివాస్, శివ, రేణుక, లక్ష్మి పోలింగ్ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు కార్మిక హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : మే డే ను కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కుల దినోత్సవంగా ఘనంగా నిర్వహించుకోవాలని కార్మిక హక్కుల పోరాట సంఘం (కే హెచ్ పి ఎస్), తెలంగాణ భవన నిర్మాణ చైతన్య కార్మిక యూనియన్ (టిబిఎన్ సికేయూ) నేతలు పిలుపునిచ్చారు. బుధవారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన మీడియా సమావేశంలో కే హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సురుగు ప్రభాకర్, టిబిఎన్ సికేయూ ప్రధాన కార్యదర్శి కే చంద్రశేఖర్ ప్రసాద్ లు మాట్లాడారు. ఈ దినోత్సవాన్ని కార్మిక సంఘాలన్నీ ఏకమై గ్రామాలు, పట్టణాలు, ఫ్యాక్టరీలలో ఉమ్మడిగా నిర్వహించాలని అన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులు ,రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రభుత్వాలు నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల 44 చట్టాలను, నాలుగు కోడ్ లుగా రూపొందించి ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తుందని అన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తగ్గి నిరుద్యోగ సమస్య పెరిగే అవకాశం ఉన్నదని చెప్పారు. అసంఘటిత, వలస ,వెట్టి కార్మికులు హక్కులు లేని కార్మికులుగా మారుతున్న తరుణంలో కార్మిక లోకం సంఘటితం కావాల్సిన తరుణం ఆసన్నమైనదని



అన్నారు. మే డే ను స్ఫూర్తిగా తీసుకొని హక్కులు సాధించుకునే శక్తులుగా ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం మేడే పోస్టర్ ను నిష్కరించారు. ఈ సమావేశంలో జే నరసింహ, ఆంజనేయులు, రామిరెడ్డి, తుమ్మల ప్రపుల్, రవి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు జర్నలిజంలో సీటు ఇవ్వరా?
### -బాధిత విద్యార్థి బాలస్వామి ఆవేదన



ముషీరాబాద్, మేజర్ న్యూస్ః మహోను భావుడు దార్శనికుడు సురవరం ప్రతాప్‌రెడ్డి ఓ జర్నలిస్టు. ఆయన పేరున ఉన్న యూని వర్సిటీలో ఓ దివ్యాం గుడైన మెరిట్ విద్యార్థికి పీహెచ్‌డీ సీటు ఇవ్వక పోవడం పట్ల బాధిత విద్యార్థి ఆవేదన వ్యక్తం చేసాడు. మెరిట్ ఉన్న వారికి పీహెచ్‌డీ సీట్లు ఇవ్వలేదని, మెరిట్ లేనివారికి పీహెచ్‌డీ సీట్లు ఇచ్చారని, దివ్యాంగుల కోటాలో జర్నలిజంలో సీటు ఇవ్వాలంటూ బాధిత విధ్యార్థి ఎం.బాలస్వామి ఓ పత్రికాప్రకటనలో కోరారు. 2023-24 విద్యాసంవత్సరానికిగాను జర్నలిజం విభాగంలో పీహెచ్‌డీ ఎంట్రన్స్‌రాసినన్నట్లు బాలస్వామి (బీసీ-డీ,దివ్యాంగుడు 70శాతం)తెలిపారు. ఎంట్రెన్స్‌లో 56మార్కులతో 9వ ర్యాంకు వచ్చిందని, ఐనా తనకు సీటు ఇవ్వలేదని వాపోయాడు బాలస్వామి. తనకు న్యాయం జరగకుంటే న్యాయపరంగా కోర్టులో కేసు వేయడం ద్వారా కూడా తనకు న్యాయం కోసం పోరాటం చేయనున్నట్లు తెలిపారు.

## అమ్మవారి కృప ప్రజలపై ఉండాలి : ఎమ్మెల్యే వివేక్



కొంపల్లి, మేజర్‌న్యూస్ః బుధవారం అక్షయ తృతీయ పండుగను పురస్కరించుకొని 126 - జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవి హిల్స్ లోని సమయపురం మారెమ్మ మహాలక్ష్మి దేవాలయంలో 18వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య, సీనియర్ నాయకులు శశిధర్ ముదిరాజ్, మెట్ల శ్రీను, బండ మహేందర్, జయకృష్ణ, ముంతాజ్, గుబ్బల లక్ష్మీనారాయణ, వెంకటేష్, ప్రభాకర్, నాగరాజు, త్రివేణి, ఆలయ ధర్మకర్త బి.రామకృష్ణ, చందు, రవి, తిరుమల్ రెడ్డి, శివ్ రాజ్, రవి చారి, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం కులగణన నిర్ణయంపై అంబాల హర్షం ..



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :దశాబ్దాల కుల సంఘాలు, బిసి సంఘాల ఉద్యమ పలితంగా నేడు సమగ్ర కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం పట్ల కేంద్ర ప్రభుత్వానికి, ప్రదాని నరేంద్ర మోదికి గౌడ ఐక్య సమితి రాష్ట్ర కమిటీ పక్షాన వ్యవస్థాపక అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా కేంద్ర నిర్ణయం చారిత్రకమైనదని అన్నారు .ఇది దశాబ్దాల కుల సంఘాల బిసి సంఘాల ఉద్యమ పలితమని అన్నారు. దేశవ్యాప్తంగా కులగణన వల్ల దేశంలో బిసిల సమగ్ర ఆర్థిక సామజిక రాజకీయ విద్య ఉద్యోగ ఉపాధి సాంస్కృతిక పేదరిక సమచారం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. దీని ద్వార భవిష్యత్ లో దేశంలో రాష్ట్రంలో కులాల సమగ్ర అబివృద్ధికి పునాధి పడుతుందని ఆయన అన్నారు. కులగణన సర్వేతో సామజిక రిజర్వేషన్ల అమలు ముందడుగని ఇది అసామానతలు లేని భారతదేశంగా ముందుకు పోవాడానికి దారి చూపే సర్వే గా ఉపయోగపడుతుందని అంబాల నారాయణ గౌడ్ అన్నారు.

## జిహెచ్ఎంసికి చెందిన 10 కమర్షియల్ షెటర్స్ షాపింగ్ కాంప్లెక్స్‌ను స్వాధీనం చేసుకోవాలి : తాడూరి గగన్ కుమార్




శ్రీయుత గౌరవనీయులైన,
జోనల్ కమిషనర్ గారికి,
ఎల్బీనగర్ జోన్, జిహెచ్ఎంసి హైదరాబాద్.
తేది: 30/04/2025
జతపరుస్తున్నాను కాపీలు..
తేది 23/10/2024 Lr.No.E-98008/C1/LBNZ/GHMC/2024
తేది 11/11/2024 నాడు కాప్రా డిప్యూటీ కమిషనర్ గారికి ఇచ్చిన కాపీ
తేది 20/12/2024 నాడు ప్రజావాణి తెలంగాణ ప్రభుత్వానికి ఇచ్చిన కాపీ
ఇట్లు...
తాడూరి గగన్ కుమార్,
కన్వీనర్,సమాచార హక్కు సాధన సమితి,
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,తెలంగాణ.
9908383987

కాప్రా, మేజర్ న్యూస్: ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీ లోని జిహెచ్ఎంసి కి సంబంధించి 10 కమర్షియల్ షట్టర్స్ షాపింగ్ కాంప్లెక్స్ ను స్వాధీనం చేసుకుని కాపాడాలని సమాచార హక్కు సాధన సమితి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ కోరారు. బుధవారం ఆయన జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోన్ జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై 2014 నుండి గత ప్రభుత్వ హయాంలో ఎన్నో విధాలుగా జిహెచ్ఎంసి అధికారుల దృష్టికి తీసుకువచ్చిన స్పందించలేదన్నారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా, పరిశీలించినట జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ లీగల్ ఒపీనియన్ ప్రకారం ఇట్టి షాపింగ్ కాంప్లెక్స్ జిహెచ్ఎంసికి చెందినదేనని గుర్తిస్తూ, గతంలో టాక్స్ అసెస్మెంట్ చేసిన నాటి కాప్రా జిహెచ్ఎంసి రెవెన్యూ అధికారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించిందన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకుని ఆ 10 కమర్షియల్ షెటర్స్ ను స్వాధీనపరచుకొని జిహెచ్ఎంసికి చెందిన ఆదాయాన్ని కాపాడాలని ఆయన కోరారు

## ఘనంగా ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ
### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండి రమేష్



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్‌నగర్ ఫేస్2లో బుధవారం ముత్యాల పోచమ్మ అమ్మ వారి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి నియోజవర్గ కాంగ్రెస్ ఇచ్‌చార్జి బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత మూడు రోజులుగా వేద పండితులు హోమాలు, ఘనంగా పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం, ఎ.బ్లాక్ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి, బి.బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, డివిజన్ అధ్యక్షుడు మొయినుద్దీన్, సుంకన్న, సురేందర్, రాము, వెంకటేష్, శివ యాదవ్, ఆదిరెడ్డి, సంజీవ, లక్ష్మి, పార్వతమ్మ, రమాదేవి, కొండన్న, గవి రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పది ఫలితాలలో సత్తా చాటిన నాగార్జున విద్యార్థులు

- 587 మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులు
- 580 కి పైగా 13 మంది విద్యార్థులు
- అభినందించిన నాగార్జున చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి, వైస్ చైర్ పర్సన్ రజిని విఠల్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃపదవ తరగతి పరీక్షా ఫలితాలలో నాగార్జున విద్యా సంస్థల విద్యార్థులు రికార్డు స్థాయిలో ఫలితాలను సాధించి మరో సారి తమ పాఠశాల సత్తా చాటారు. పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు 587 మార్కులు సాధించగా, 13 మంది విద్యార్థులు 580 కి పైగా మార్కులు సాధించారని విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి తెలిపారు. 189 మంది విద్యార్థులు 540 కి పైగా మార్కులతో 90 శాతం మార్కులు సాధించారని ఆయన పేర్కొన్నారు. మార్కుల విధానమైనా, గ్రేడుల విధానమైనా తమ పాఠశాలల్లో ప్రతి ఏడాది అత్యుత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు ఆయన వివరించారు. బుధవారం వనస్థలిపురంలో జరిగిన కార్యక్రమంలో 560 కు పైగా మార్కులు సాధించిన 79 మంది విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు బహుకరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యా సంస్థల వైస్ చైర్ పర్సన్ జి. రజిని విఠల్‌రెడ్డి, అకాడమిక్ డీన్ ఎస్. రాజశేఖర్, సి.ఏ.ఓ ఏ. శేషారావు, పాఠశాల ప్రిన్సిపాల్స్




విజయ్‌కుమార్, మహేష్, రవీందర్‌రెడ్డి, మురళి, ఇన్‌చార్జ్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో120 సిసిటివిలను ప్రారంభించిన నార్త్ జోన్ డి.సి.పి. రాశ్మిపెరుమల్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః నార్త్ జోన్ డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమల్ బుధవారం బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నూతనంగా 120 సి.సి.టి.వి. కెమెరాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కెమెరాలను బంజారహిల్స్‌లోని జెమినీ ఏడిబుల్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ సహకారంతో ఈ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కెమెరాలన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయబడుతుందన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్.ఆర్.,నగర పోలీసుల చొరవతో ఈ కెమెరాలను ఏర్పాటు చేయడంతో ఎంతో కీలక పాత్రను పోషించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అనురాగ్ సి.ఎస్.ఆర్. ఎగ్జిక్యూటీవ్ రాజేష్ అగర్వాల్‌తోపాటు నగర పోలీసు అధికారులు, బోయిన్‌పల్లి పోలీసు అధికార,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్టైల్ మీట్స్ పర్పస్ గ్లోరియస్ మిస్ మిసెస్ ఇండియా, రాయల్ మిస్టర్ ఇండియా ఫ్యాషన్ వాక్ ఫైనల్

హైదరాబాద్, మేజర్ న్యూస్: జెసిఐ సికింద్రాబాద్ ప్యారడైజ్ మద్దతుతో, క్రియేషన్స్ ఆధ్వర్యంలో గ్లోరియస్ మిస్ మిసెస్ ఇండియా మరియు రాయల్ మిస్టర్ ఇండియా ఫ్యాషన్ వాక్ ఫైనల్ ఏప్రిల్ 30వ తేదీ న సోమాజిగూడ లోని ది పార్క్లో నిర్వహించారు ముఖ్య అతిధిలుగా మిస్ గ్రాండ్ ఇండియా 2022 విన్నర్ ప్రాచీ నాగ్పాల్, రిటైర్డ్ మేజర్ జనరల్ రాజేష్ కుంద్రా మరియు స్నేహల్, క్రాంతి కుమార్, చతుర్వేది పాల్గొన్నారు. ఈ ఫండ్ రైసింగ్ ఫ్యాషన్ వాక్ లో మిస్ గ్లోరియస్ మిస్ ఇండియా విన్నర్ గా పూజా పటేల్, రాయల్ మిస్టర్ ఇండియా గా అదిత్ వర్మ, మిస్సెస్ గ్లోరియస్ ఇండియా గా ప్రతిమ సింగ్ ఘజియాబాద్ నుండి గెలిచారు మరియు విన్నర్స్ గెలిచిన ప్రైస్ మని మొత్తం కూడా ఆర్మీ పిల్లల పాఠశాలల నిర్మాణం కోసం ఉమానగ్ ఫౌండేషన్ ద్వారా ఈ మొత్తని విరాళం గా అందజేయనున్నారు. ఈ కార్యక్రమం కేవలం ఒక అందాల పోటీ కాదు



ఇది ఒక మిషన్. ఉమంగ్ ఫౌండేషన్ మరియు భారత సైన్యంతో కలిసి, ఈ కార్యక్రమం భారతదేశ సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న పిల్లల కోసం పాఠశాలలను నిర్మించేందుకు నిధులు సమీకరించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది, తద్వారా ఆ ప్రాంతాల భారత సైనికులు పిల్లలకు, ఇతర చిన్నారులకు విద్య మరియు ఉజ్వల భవిష్యత్తు అందించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం ఇవాళ ఇక్కడ ఫండ్ రైసింగ్ ఫ్యాషన్ వాక్ నిర్వహించామ సుమారు 45 మంది వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొన్నారు అని స్నేహల్ తెలిపారు. పది సంవత్సరాలు పైగా భారతదేశం అంతటా తెలంగాణ తరవున స్కూల్స్ డెవలప్మెంట్ కోసం వివిధ రకాల కార్యక్రమాలు చేస్తూ మొదటి సారి భారతదేశ సరిహద్దు ప్రాంతాల పిల్లలు విద్య, స్కూల్స్ కోసం ఇవాళ కార్యక్రమంనిర్వహించచము అని తెలంగాణ ప్రెసిడెంట్ చతుర్వేది తెలిపారు. ఎస్ ఎస్కికే యేషన్స్ ఆధ్వర్యంలో, జేసీఐ సికింద్రాబాద్ ప్యారడైజ్ మద్దతుతో నయన్ ఈవెంట్స్ సంయుక్తం గా ఈ ఫండ్ రైసింగ్ కార్యక్రమం నిర్వహిస్తుంది. ఫ్యాషన్, ప్రతిభ, సామాజిక బాధ్యతల సమ్మేళనంగా ఈ కార్యక్రమం నిలుస్తుంది.

## అక్రమ నిర్మాణాలు సీజ్ చేసిన మూసాపేట సర్కిల్ టౌన్ అధికారులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్,: మూసాపేట్ సర్కిల్ పరిధిలోని జిహెచ్ ఎంసి అధికారులు అక్రమ నిర్మా ణాలపై పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో యదేచ్ఛగా నిర్మాణాలు కొనసాగు తున్నాయి.. ఈ సందర్భంగా ఎలాంటి అనుమతులులేని




నిర్మాణాలపై స్థానికులు ఫిర్యాదు మేరకు మూసాపేట్ సర్కిల్ అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా మూసాపేట్ సర్కిల్ పరిధిలోని కెపిహెచ్బి కాలనీ డివిజన్ సిబిసిఐడి కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న రెండు భవనాలను బుధవారం సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి అధికారులు మాట్లాడుతూ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ముష్కరుల దాడితో మరణించిన వారికి నివాళులర్పించిన లష్కర్ జిల్లా సాధన సమితి




సీతాఫలమండి, మేజర్ న్యూస్: పెహల్గాం లో జరిగిన ముష్కరుల కాల్పుల్లో మరణించిన వారకి నివాళులు అర్పించెందుకు లష్కర్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం రోజున సీతాఫలమండి అంబేడ్కర్ విగ్రహం వద్ద మౌన దీక్ష, క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హేమ, ఏడుకొండలు, కాంగ్రెస్ పార్టీ జలంధర్ రెడ్డి, బీజేపీ ప్రభు గుప్త, హరి, శైలందర్, అశోక్, కృష్ణ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరసన



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : భారత భూభాగంలో, భూతల స్వర్గం గా పేరుగాంచిన కాశ్మీర్ లోనీ పహాల్గాం లోకి రాక్షస పాకిస్థాన్ ఉగ్రవాదులు చొరబడి 26 మంది హిందూ పర్యాటకులను అతి కిరాతంగా హతమార్చిన★ దుశ్చర్యకు నిరసనగా, తమ ప్రాణాలను పోగొట్టున్న హిందూ వీరులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. గాంధీనగర్ డివిజన్ బీజేపీ శ్రేణులు,ఆంధ్ర కేఫ్ చౌరస్తా లో డివిజన్ బిజెవైఎం ఆధ్వర్యంలో అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ★గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఏ.పావని వినయ్ కుమార్ గారు పాల్గొన్నారు. మరియు బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఏ. వినయ్ కుమార్ , డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్,శ్రీకాంత్,మహమూద్,సత్తి రెడ్డి,పక్రాష్ యాదవ్,శ్రీనివాస్ యాదవ్,శివ కుమార్,మదన్మోహన్,గ్యనేశ్, శ్రీనివాస్,నర్సింహ,సాయి కుమార్,ఆనంద్ రావు, దోనేటి సత్యం,సత్యేందర్, హన్మంతు,డి.కుమార్,సాయి, బిజెవైమ్ నేతలు అరుణ్ కుమార్,నీరజ్,సాయి తరుణ్,సంపత్ యాదవ్,రాహుల్, సాయి తేజ,భాను.చిన్న,అభిషేక, ప్రశాంత్,రాజ్ కుమార్, సంధ్యా రాణి,స్వప్న,సంయుక్త రాణి, కృాఎష్ణ వేణి మరియు స్థానికులు భారీఎత్తున పాల్గొని అమరవీరులకు నివాళులు అర్పించారు.

## సహారా స్టేట్స్‌లో బాక్స్ నాలా పనులు పరిశీలించిన కార్పొరేటర్



హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్, సహారా స్టేట్స్ లో రూ. 1.99 లక్షలతో చేపడుతున్న బాక్స్ నాలా పనులను స్థానిక కాలనీ వాసులతో కలిసి జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షాకాలంలో ముంపునకు గురికాకుండా, ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలుగా నిర్దిష్టమైన ప్రణాళికలతో బాక్స్ నాలా పనులు చేపట్టడం జరుగుతుందని, ఈ బాక్స్ నాలా హిమపురి కాలనీ ఫేస్-2 మీదుగా ఉన్న బాక్స్ నాలాకు కలువుతారని పేర్కొన్నారు. గుత్తేదారు నాణ్యత ప్రమాణాలు పాటించి బాక్స్ నాలా పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహారా స్టేట్స్ కాలనీ అధ్యక్షులు సయ్యద్ జానీ, జ్ఞానేశ్వర్, రాఘవేందర్, కృాఎష్ణారెడ్డి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రుచి టిఫిన్స్ స్నాక్స్‌ను ప్రారంభించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్ పరీక్ ప్లాజా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రుచి టిఫిన్స్ స్నాక్స్ టిఫిన్ సెంటర్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... నాణ్యతతో కూడిన అల్పాహారాన్ని వినియోగదారులకు అందిస్తూ వ్యాపారం దినదినాభివృాఎద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఫిన్ సెంటర్ యాజమానులు అప్పారావు, వెంకటేశ్వరావు, వెంకట్ రావు, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, హరి గుప్త, తదితరులు పాల్గొన్నారు.

# సుచిత్రలో "స్ప్రింట్ డయాగ్నస్టిక్స్" ను ప్రారంభించిన ఎమ్మెల్యే




కొంపల్లి, మేజర్‌న్యూస్‌: 132 – జీడిమెట్ల డివిజన్ సుచిత్రలోని క్రితుంగ రెస్టారెంట్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన స్ప్రింట్ డయాగ్నస్టిక్స్ ను బుధవారం బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యరంగంలో రోజురోజుకూ పెరుగుతున్న సాంకేతిక మార్పులతో "రోగ నిర్ధారణ, రోగానికి చికిత్స" అందించడంలో స్ప్రింట్ డయాగ్నొస్టిక్ అత్యుత్తమ సేవలు అందిస్తుందని ఆశిస్తున్నట్లు తెలియజేశారు. పేదలకు తక్కువ ధరకు వైద్యసేవలు అందించాలనే సంకల్పంతో 2021 సంవత్సరంలో డాక్టర్ భరత్ రెడ్డి స్థాపించిన "స్ప్రింట్ దయాగ్నస్టిక్స్" అతితక్కువ కాలంలో 7వ శాఖను సుచిత్రలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, రానున్న రోజుల్లో మరింతగా విస్తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పౌల్ట్రీ ఫామ్స్ చైర్మన్ డి.బ్రహ్మానంద రెడ్డి, స్ప్రింట్ డయాగ్నొస్టిక్ ఎండి డాక్టర్ భరత్ రెడ్డి, డాక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, గుమ్మడి మధుసూదన్ రాజు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, యేసు, నదీమ్ రాయ్, విజయ్ హరీష్, స్ప్రింట్ డయాగ్నొస్టిక్ సీవోవో తరుణ్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# భూదాన భూములను కాపాడండి

- ఉద్యమం పుట్టిన చోట ఆశయాలు నీరుగారడం విడ్డూరం
- భూముల అన్యాక్రాంతం పై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలి
- అన్యాక్రాంతమైన భూములను ప్రభుత్వం తిరిగి స్వాధీన పరుచుకోవాలి
- ధరణిలో భూదాన భూములను అసైన్డ్, ప్రభుత్వ భూములుగా చూపడం శోచనీయం
- భూమిలేని నిరు పేదలు, కూలీలకు భూములు పంచాలి
- అనధికారికంగా భూములు పంచిన రాజేందర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి
- రాజేందర్ రెడ్డి కి భూదానమండలితో సంబంధం లేదు
- భూదాన బోర్డును ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేయాలి
- అఖిలభారత సర్వ సేవా సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ మహాదేవ్ విద్రోహి విజ్ఞప్తి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భూదాన ఉద్యమానికి పుట్టినిల్లుగా నిలిచిన రాష్ట్రములోని భూములు అన్యాక్రాంతం అవుతుండడం తమను కలిచి వేస్తుందని అఖిలభారత సర్వ సేవా సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ మహాదేవ్ విద్రోహి ఆవేదన చెందారు. ఉద్యమ ఆశయాలు పక్కదారి పట్టి నిరుపేదలు, కూలీలు జానడు జాగ కోసం ఆర్తనాదాలు పెడుతుండడం తమ మనసును కలచి వేస్తుందని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో అఖిలభారత సర్వోదయ మండలి జాతీయ అధ్యక్షుడు వెదిరే అరవింద్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తోలపునూరి కృష్ణ గౌడ్, రామచంద్రారెడ్డి కుమారులు
వెదిరే ప్రమోతిష్ చంద్రారెడ్డి, భూదాన రామచంద్రారెడ్డి సేవా సంఘం నాయకులు దానయ్య, ఎం రాజు, శ్రీమంతగిరి నరేష్ గౌడ్ మరియు బోధన పోచంపల్లి భూదాన గ్రహీతలతో కలిసి మహాదేవ్ విద్రోహి మాట్లాడారు ఆచార్య వినోబాభావే చేపట్టిన భూదాన ఉద్యమానికి దేశవ్యాప్తంగా 43 లక్షల ఎకరాలు లభించాయని అన్నారు. ఒక్క తెలంగాణలోనే లక్షకు పైగా ఎకరాలు భూదాన ఉద్యమంలో లభించాయని అన్నారు. ఈ భూములు నేడు అక్రమార్కుల చెరలో పడి అన్యాక్రాంతం అవుతుండడం తమను కలిచి వేస్తుందని వాపోయారు. ఇటీవల ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ హైదరాబాదులోని 14 ప్రాంతాల్లో జరిపిన దాడులలో భూదాన భూములకు సంబంధించిన పత్రాలు అనర్హుల వద్ద దొరకడం ఆశ్చర్యాన్ని కలిగించింది అన్నారు. ఉద్యమానికి సంబంధించిన కార్యాలయంలో ఉండాల్సిన పత్రాలు బయటకు ఎలా వెళ్లాయో అర్థం కావడం లేదని, వెనుక ఉన్న వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . అనధికారిక భూదాన యజ్ఞం బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా ఈ భూములు అనర్హుల చేతిలోకి వెళ్లి ఉద్యమ స్ఫూర్తి అభాసు పాలైన చెప్పారు. గుర్తింపు లేని బోర్డు అధ్యక్షుడు ఈ



భూములకు వెలకట్టి అమ్ముకోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. సుప్రీంకోర్టు రూల్స్ లను సైతం అతిక్రమించి ఈ భూములు అనర్హుల చేతిలోకి వెళ్లాయని వెల్లడించారు. ఈ భూదాన భూములను గత ప్రభుత్వం ధరణిలో అసైన్డు ప్రభుత్వ భూములుగా చూపి నిరుపేదలను కూలీలను నిరాశ్రయులను చేసిందని అన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపి అన్యాక్రాంతమైన భూములను తిరిగి తీసుకోవాలని కోరారు. ప్రస్తుత భూభారతిలో ఈ భూములను భూదాన భూములుగా చూపించి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని వేడుకున్నారు. భూదాన ఉద్యమ రజితోత్సవం సందర్భంగా భూదాన ఉద్యమానికి నాంది పలికిన రామచంద్రారెడ్డి జన్మదినమైన జులై 17న భూదాన ఉద్యమం రజతోత్సవాన్ని హైదరాబాదులో నిర్వహిస్తున్నట్లు వేదిరే అరవింద రెడ్డి ప్రకటించారు ఈ ఉత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డిని ఆహ్వానించామని తెలిపారు. ఇప్పటికే ఈ రజతోత్సవాలు మహారాష్ట్రలో ప్రారంభమై వివిధ రాష్ట్రాలలో జరుగుతున్నాయని, ముగింపు ఉత్సవాలను హైదరాబాదులో జరుపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చివరిగా రాష్ట్ర అధ్యక్షుడు తొలపు నూరి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. భూదాన రజతోత్సవాలను తెలంగాణలో భారీ ఎత్తున జరపనున్నట్లు పేర్కొన్నారు.

# "పది ఫలితాల్లో నలందా విద్యా సంస్థల విజయ దుందుభి"

- వందశాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు
- అభినందించిన సంస్థ డైరెక్టర్ ' సూర్య'



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నలందా విద్యా సంస్థల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ఈ మేరకు నలందా వెంగళరావునగర్ బ్రాంచి వద్ద బుధవారం మధ్యాహ్నం విద్యార్థులు, ఉపాధ్యాయులు సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ మంతెన సూర్య నారాయణ కాశ్యప్ వర్మ మాట్లాడుతూ తమ విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారని, వారంతా అత్యుత్తమ ప్రతిభ కనబర్చారని తెలిపారు. ఈ అద్భుతమైన విజయం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి, వారిలో ఉన్నత ప్రమాణాలు పెంపొందడానికి ఎంతో దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ ఉత్తీర్ణత శాతం తమకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని, ఇది తమ అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది నిబద్ధతతో కూడిన మార్గదర్శకత్వం, విద్యార్థుల అకుంటిత దీక్ష, పట్టుదలతో కూడిన కృషి కి నిదర్శనమన్నారు. అంతేగాక ఈ విజయం నలందా విద్యాసంస్థల అత్యుత్తమ విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తుందని డైరెక్టర్ సూర్యనారాయణ కాశ్యప్ వర్మ తెలిపారు.



ఈ ఫలితాలు నలందా విద్యా సంస్థలో ఉండే చక్కటి అకడమిక్ పర్యావరణం, వ్యక్తిగత సహాయం, నిరంతర ప్రోత్సాహానికి నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. ఈ ఘనతకు కారణమైన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులకు ఆయన ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నలంద సంస్థ మంచి విద్యకు కొత్త ప్రమాణాలను స్థాపిస్తూ, ఉజ్వల భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే పౌరులను తీర్చిదిద్దడంలో నిరంతరం ముందుకు సాగుతుందని ఆయన వివరించారు. అనంతరం విజయం సాధించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన ధర్పల్లి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్ బి నగర్ నియోజకవర్గం లింగోజి గూడ డివిజన్ పరిధి శ్రీ రామ్ నగర్ కాలనీకి చెందిన పల్లి యది రెడ్డి బ్రెయిన్ స్ట్రోక్ సమస్యతో బాధపడుతూ చికిత్స చేయించుకున్నారు, చికిత్స అనంతరం బాధిత కుటుంబ సభ్యులు కార్పొరేటర్ దర్పల్లి రాజ శేఖర్ రెడ్డి ని కల్సి విషయం తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం చేయమని వారు కోరారు. సానుకూలంగా స్పందించిన ధర్పల్లి వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. అందుకుగాను వారికి 60,000 రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు. మంజూరైన చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

## పది ఫలితాలలో క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బుధవారం వెలువడిన 10 వ తరగతి (ఎస్ఎస్ సీ) పరీక్ష ఫలితాలలో మల్కాజిగిరి క్రిష్ణవేణి టాలెంట్ కుంబల్ విద్యార్థులు తమ ప్రభం జనం చాటారు. 15 మంది విద్యార్థులకు గా ను 14 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. వీరిలో కె.కల్యాణ్
538/600, ఇక్రా తబస్సుమ్ 526/800 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ ఎన్. మంచాల శ్రీనివాస్, హెచ్ ఎం హారికలు విద్యా ర్థులను, వారి తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపా రు.ఈ కార్యక్రమలో విద్యార్థులు, ఉపాధ్యాయిలు పాల్గొన్నారు.

# సమాజంలోని అసమానతలపై పోరాడిన మహానీయుడు బసవేశ్వర మహారాజ్

### కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్



కాప్రా, మేజర్ న్యూస్: మహాత్మా బసవేశ్వరుడు 11వ శతాబ్దంలో సమాజం లోని అసమానతల పై పోరాడిన మహానీయుడు అని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కొనియాడారు. బుధవారం మహాత్మా బసవేశ్వర 892వ జయంతి పురస్కరించుకొని మీర్ పేట్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ పరిధిలోని మహాత్మా బసవేశ్వర విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం అధ్యక్షుడు పేట జ్ఞానేశ్వర్ ,కార్యదర్శి గంగా ఈశ్వరయ్య, గౌరవ అధ్యక్షుడు యావపురం విశ్వనాథం ,కోశాధికారి కత్తి శివానంద, ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ళ బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుల గణనపై కేంద్ర క్యాబినెట్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## -మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఉపేంద్ర



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మొదటి అసెంబ్లీలోనే జనగణనలో కులగణన చేయాలని ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి పంపిన టిఆర్ఎస్ ప్రభుత్వం- అని ఉపేంద్ర పేర్కొన్నారు.ఇంకా ఆయన ఈ విధంగా తెలిపారు..... చట్టసభలలో బీసీలకు 33% రిజర్వేషన్ ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన టిఆర్ఎస్ ప్రభుత్వం భారత ప్రభుత్వంలో బీసీ సంక్షేమం కోసం అభివృఎద్ధి కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని నాటి ప్రధానమంత్రికి మన్మోహన్ సింగ్ గారికి స్వయంగా కేంద్ర మంత్రిగా ఉన్న కేసీఆర్ గారు ఆంధ్రప్రదేశ్ బీసీ నాయకులైన ఆర్ కృాఎష్ణయ్య గారి బృాఎందాన్ని ప్రధానమంత్రిని కలిసి వినతి పత్రం అందజేసినారు . ఉద్యోగస్తులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కూడా అనేక సందర్భాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి ఉత్తరాలు రాసింది ఏది ఏమైనా 1931లో దేశంలో నాటి బ్రిటిష్ ప్రభుత్వం కులగనన చేసిందని ఆ తర్వాత స్వతంత్ర భారతంలో కాకాలేల్కర్ కమిషన్ మండల కమిషన్ రిపోర్ట్ లల్లో కులగనన చేయాలని చెప్పారని అయినా పాలకులు పెడచెవిన పెట్టారని అనేక సందర్భాలలో సుప్రీంకోర్టు ఆయా రాష్ట్రాల హైకోర్టులు ఆయా రాష్ట్రాల కమిషన్లు జనగణనలో కులగనన చేయాలని దేశంలో మెజార్టీ ప్రజల లెక్కలు తెలవకుండా సంక్షేమ పథకాలు కానీ అభివృాఎద్ధిలో గానీ సమ పంపకాలు జరగవని చెప్పినా కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆయన అన్నారు 2011లో కాంగ్రెస్ పార్టీ సోషియో ఎకనామిక్ సర్వేతో కొంత చేసినప్పటికీ కొంత చేసినప్పటికీ లెక్కలు బయట పెట్టలేదని దేశంలో రాష్ట్రాలలో బీసీ సంఘాల నాయకులు పోరాటాలతో న్యాయబద్ధమైన ధర్మమైన డిమాండ్కు కేంద్రం ఇప్పటికైనా దిగివచ్చి జనగణనలో కులగనన చేస్తామని కేంద్ర క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమని నిర్ణయం ద్వారా దేశంలోని మెజారిటీ ప్రజలకు తమకు న్యాయం జరుగుతుంది అనే నమ్మకం కలిగిందని ఆయన అన్నారు రాబోయే కాలంలో ప్రజలందరూ చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు పొందటానికి ఉద్యమించాలని ఉపేంద్ర పిలుపునిచ్చారు

# పదవ తరగతి ఫలితాలలో వనస్థలిపురం భాష్యం విద్యార్థుల విజయదుందుభి

- **590 మార్కులతో ప్రభంజనం సృష్టించిన అభిజ్ఞ కుంభం**
- **580 పైగా 20 మంది విద్యార్థుల ఉత్తమ ఫలితాలు**
- **విద్యార్థులను అభినందించిన భాష్యం రామక్రిష్ణ, సిఈఓ చైతన్య**

వనస్థలిపురం,మేజర్న్యూస్ఃపదవతరగతి పరీక్షా ఫలితాలలో వనస్థలిపురం భాష్యం విధ్యార్థులు విజయదుంధుభి మ్రోగించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు. పాఠశాలకు చెందిన అభిజ్ఞ కుంభం 590 మార్కులు సాధించి సత్తా చాటారు. 20 మంది విద్యార్థులు 58 పైగా మార్కుల సాధించారు. 40 మంది విధ్యార్థులు 570 కి పైగా, 94 మంది విద్యార్థులు 550 కి పైగా మార్కులు సాధించి మొత్తంగా 99.9 శాతం మంది పాఠశాల విధ్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి విజయకేతనం ఎగుర వేశారు. మునుపెన్నడూ లేని విధంగా అత్యధిక మార్కులతో భాష్యం విధ్యార్థులు ప్రభంజనం సృష్టించారు. అత్యధికంగా హైదరాబాద్లో 524 సగటు సగటు మార్కులతో ప్రథమంగా నిలిచిన విధ్యార్ధినీ, విధ్యార్థులందరికి భాష్యం చైర్మన్ రామకృష్ణ, సి.ఈ.ఓ చైతన్య, జడ్.ఈ.ఓ అంకమరావు, ప్రిన్సిపాల్ కె. సుజాత, ఛామ్స్ ప్రిన్సిపాల్ హేమ అభినందనలు తెలిపారు.




# పదవ తరగతి పరీక్షా ఫలితాలలో సిద్దార్ధ విద్యార్థుల ప్రభంనం

**5 వందలకు పైగా మార్కులు సాధించిన 95 మంది విద్యార్థులు**

**విద్యార్థులను అభినందించిన సిద్దార్ధ చైర్మన్ కంచర్ల ఇంద్రారెడ్డి, కరస్పాండెంట్ నాగలక్ష్మి**



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃపదవతరగతి పరీక్షా ఫలితాలలో వనస్థలిపురంలోని సిద్దార్ధ విధ్యా సంస్థల విధ్యార్దులు అత్యుత్తమ ఫలితాలు సాధించి తమ సత్తాచాటారు. పాఠశాలకు చెందిన విద్యార్ధిని 582 మార్కులు సాధించి విజయదుంధుభి మోగించింది. 5 వందల మార్కులకు పైగా 95 మంది విధ్యార్దులు మార్కులు సాధించి తల్లిదండ్రులు, గురువుల మన్ననలు పొందారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్దులు సిద్దార్ధ విధ్యా సంస్థల చైర్మన్ కంచర్ల ఇంద్రారెడ్డి, కరస్పాండెంట్ కె. నాగలక్ష్మిలు అభినందించి విధ్యార్దులు క్రమశిక్షణతో కూడిన విధ్యను అభినందించి ఉత్తములుగా ఎదగాలని సూచించారు. తక్కువ ఫీజులతో అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన విధ్య అందించాలనే లక్ష్యంతో వనస్థలిపురం సిద్దార్ధ విధ్యా సంస్థలు ముందుకు సాగుతున్నాయని ఈ సందర్భంగా వారు తెలిపారు.

# పదవ తరగతి పరీక్షల్లో సత్తా చాటిన నారాయణమ్మ హైస్కూల్ విద్యార్థులు

అబిడ్స్జోన్ ఇన్ఛార్జీ,మేజర్న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో మెహిదీపట్నంలోని నారాయణమ్మ హైస్కూల్లో విద్యార్థులు మరోసారి తమ సత్తాను చాటిచెప్పారు. ఈసారి అందరు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ధులయ్యారు. ఈసందర్భంగా బుధవారం పాఠశాల కరస్పాండెంట్ పి. సుబ్బారెడ్డి,ప్రిన్సిపాల్ ఆర్.శ్యామలదేవిలు మాట్లాడుతూ తమ పాఠశాలనుంచి మొత్తం 38 విద్యార్థిని,విద్యార్థులు పరీక్ష రాయగా, అందులో 98శాతం విద్యార్థులు పరీక్షలో ఉత్తీర్ధులయ్యారని వారు చెప్పారు. తమ పాఠశాలనుంచి ఈసారి మాడిశెట్టి సంపత్కుమార్ స్కూల్ టాపర్గా నిలిచినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా స్కూల్ టాపర్కు మిఠాయి తినిపించి,అభినందనలు తెలియజేశారు. తమ పాఠశాల క్రమశిక్షణ,ఉత్తమ బోధనకు,భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు నిలయంగా నిలుస్తూ,విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించి, ఉత్తమ ఫలితాలను



సాధించేదిశగా టీచింగ్ స్టాఫ్ ఉన్నారని,టీచింగ్ స్టాఫ్,విద్యార్థుల తల్లిదండ్రుల,పాఠశాల యాజమాన్యంల సహకారంతో,ఈసారి తమ పాఠశాల విద్యార్థులు 98 శాతం మేరకు ఉత్తీర్ధులయ్యారని వారు పేర్కొన్నారు.

# ఘనంగా...బసవేశ్వరా మహారాజ్ జయంతి



కాప్రా, మేజర్ న్యూస్: బసవేశ్వరా మహారాజ్ 892వ జయంతిని వేడుకలను మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి. సుభాష్ రెడ్డి హజరై ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బసవేశ్వరుడు సమాజంలో కుల వ్యవస్థ ను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుముల. మహేష్ కుమార్, బంగి. లక్ష్మణ్ , భాస్కర్ రెడ్డి , కాటేపల్లి. రవీందర్ రెడ్డి ,నరేష్ ముదిరాజ్,గట్టు మహేష్,వీర శైవ సంఘం నాయకులు బాలరాజ్, లింగ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# సాయిరాం స్కూల్స్లో సంచలన ఫలితాలు వంద శాతం ఫలితాలు

**109 మందికి 540 మార్కులు**

**క్రమశిక్షణతో కూడిన విద్యనందించడమే ప్రధాన లక్ష్యం – చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరావు**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఉత్తమ విద్యకు, క్రమశిక్షణకు మారు పేరైన శ్రీ సాయిరాం స్కూల్స్ లో సంచలన ఫలితాలు నమోదు అయ్యాయి. బుధవారం విడుదల చేసిన పది ఫలితాల్లో శ్రీ సాయిరాం స్కూల్స్ లో ఉత్తమ ఫలితాలు రావడం తో విధాయర్థులతో పాటు వాలా తల్లిదండ్రులు కూడా సంబురాలు చేసుకున్నారు. స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరావు ప్రత్యేక శ్రద్ధతో స్కూల్ ప్రెసిడెంట్ నల్లపాటి రాజేశ్వరి పర్యవేక్షణలో శ్రీ సాయిరాం స్కూల్స్ లో ఉత్తమ ఫలితాలు సాధించడం వంద శాతం ఫలితాలు సాధించారు. 109 మంది విద్యార్థులు 540 మార్కులు సాధించదించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సంధించిన విద్యార్థులను, వంద శాతం ఫలితాలు సంధించిన అప్రతి విద్యార్థిని, స్కూల్ సిబ్బందికి స్కూల్ చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరావు, స్కూల్ ప్రెసిడెంట్ నల్లపాటి రాజేశ్వరి అభినందనలు తెలిపారు.

# మాజీ మంత్రికి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



అమీర్ పేట,మేజర్ న్యూస్: అమీర్ పేట డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 30వ వార్షి బ్రహ్మోత్సవాలు మే 2 నుంచి 4 వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, దేవాలయ చైర్మన్ బొడ్డు కుమార్ గౌడ్, ప్రధాన అర్చకుడు వేణుగోపాలచార్యులు మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అమీర్ పేట డివిజన్ అధ్యక్షుడు ఎం.హనుమంత రావు, స్థానిక సంక్షేమ సంఘం నాయకులు అశోక్ యాదవ్, తాళ్ళ శ్రీనివాస్ గౌడ్, బొడ్డు శ్రావణ్ కుమార్ గౌడ్, వనం శ్రీనివాస్, కూతురు నరసింహ, కట్ట బలరాం తదితరులున్నారు.

# ఎస్టిఐ ల్యాబ్స్ తన తొలి ఆధునిక సైబర్ ల్యాబ్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించింది



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతీయ ఆఫీస్ ఆటోమేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌కి చెందిన ప్రముఖ యూనిట్ అయిన ఎస్టిఐ ల్యాబ్స్, నేడు హైదరాబాద్‌లోని నాంపల్లిలో తమ తొలి ఆధునిక సైబర్ ల్యాబ్ ను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రగతిశీల సదుపాయం డిజిటల్ ఫోరెన్సిక్ మరియు డేటా రికవరీ రంగాలలో ప్రాంతానికి ఒక ముఖ్యమైన ముందడుగు కావటంతో, డిజిటల్ రిజిలియెన్స్‌కు బలమైన మద్దతుగా నిలవనుంది. అత్యాధునిక సాంకేతిక పరికరాలతో తయారైన ఈ సైబర్ ల్యాబ్ వ్యక్తులు, సంస్థలు, ప్రభుత్వ విభాగాలకు విశేష డేటా రిట్రీవల్ మరియు రికవరీ సేవలు అందించేందుకు రూపొందించబడింది. సంక్లిష్టమైన డిజిటల్ దర్యాప్తులు, డేటా బ్రీచ్‌లు మరియు ఫోరెన్సిక్ అవసరాలను ఎదుర్కొనగలిగే సామర్థ్యంతో ఇది రూపొందించబడింది. ఈ కొత్తగా ప్రారంభించిన కేంద్రం తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్స్ గా సేవలందించనుంది. ఇది వేగవంతమైన స్పందన, సమర్థవంతమైన సమన్వయం మరియు అత్యుత్తమ సేవల డెలివరీకి దోహదపడుతుంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఇన్కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ (హైదరాబాద్) కు చెందిన సీనియర్ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రభుత్వ-



ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో ఇది ఎంతటి ప్రాధాన్యత కలిగి ఉందో వారు వివరించారు. %ఖీఱ×% ల్యాబ్స్ బృందానికి శుభాకాంక్షలు తెలిపిన అధికారులు, సంస్థకు డిజిటల్ సాంకేతికతలో కట్టుబాటు మరియు దేశానికి మద్దతుగా ఉండే నమ్మకమైన సేవలు అందించే లక్ష్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఇండియన్ ఆఫీస్ ఆటోమేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు మాట్లాడుతూ, "ఈ కేంద్రం ఒక సాంకేతిక ప్రగతిని మాత్రమే కాకుండా, అన్ని భాగస్వాములకు నిర్వాంతమైన, సురక్షితమైన మరియు వేగవంతమైన డిజిటల్ రికవరీ మరియు ఫోరెన్సిక్ సేవలను అందించాలనే హామీగా మేము భావిస్తున్నాము," అని చెప్పారు. %ఖీఱ×% ల్యాబ్స్‌ను దేశీయ సైబర్ సొల్యూషన్ రంగంలో నాయకుడిగా తయారు చేయాలనే తమ దృష్టిని వారు పునరుద్ఘాటించారు.

# పది ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించిన స్వాన్ మోడల్ స్కూల్ విద్యార్థులు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఫిలింనగర్‌లోని స్వాన్ మోడల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా స్కూల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రాందాస్, ప్రిన్సిపాల్ హరిప్రసాద్, కరస్పాండెంట్ వాసు విద్యార్థులను అభినందించారు. స్కూల్ టాపర్‌గా హర్షిక 556 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచినట్లు వారు తెలిపారు. 42 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 39 మంది విద్యార్థులు పాస్ అయ్యారని వెల్లడించారు.

# మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన నోరి సత్యమూర్తి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి చౌరస్తాలో మంగళవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మజ్జిగ పంపిణీ చేశారు. 139 ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నోరి సత్య మూర్తి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్స్ కు, ఆర్టీసీ బస్సు డ్రైవర్స్ కు, పాదచారులకి మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ఆదేశాల మేరకు వేసవి కాలంలో ప్రయాణికులకు చల్లని మజ్జి గ ప్యాకెట్లు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య, వెంకటేష్, రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడి పిరికిపంద చర్య...

**భారత్ ఐక్యతను దెబ్బ తీయలేరు : బొక్క గోవర్ధన్ రెడ్డి.**



మలక్పేట్,మేజర్ న్యూస్ : పహల్గామ్ ఉగ్రవాద దాడిని రాజకీయ సీనియర్ నాయకుడు బొక్క గోవర్ధన్ రెడ్డి ఖండించారు. జమ్మూ కాశ్మీర్లోని పహల్గామ్ వద్ద పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడిని పిరికి పంద చర్యగా అభి వర్ణించారు. ఈ దాడిని అమాయక పర్యాటకులపై కిరాతమైన చర్యగా ఆయన అభివర్ణించారు. ముష్కర ముకల పిరికిపంద చర్యగా పేర్కొంటూ, దేశ సమైక్యతను దెబ్బతీసే ఉగ్రవాద చర్యలను ఎట్టి పరిస్థితుల్లో కూడా సహించరాదని ఆయన చెప్పారు. పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు చేపట్టిన ఈ దాడిని దేశ శాంతి భద్రతలను భంగపరిచే చర్యగా ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ దాడికి మతాలు రాజకీయాలు, లేదా ఏ ఇతర భేదాలను పైకి తీసుకోకుండా, దేశవ్యాప్తంగా అందరూ ఐక్యంగా పోరాడాలని బొక్క గోవర్ధన్ రెడ్డి గారు అన్నారు.

ఈ దాడిలో మరణించిన బాధిత కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, బాధితులకు తగిన న్యాయం జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ముష్కరులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన హితువు పలికారు. క్షతగాత్రులందరు త్వరలో కోలుకోవాలని బొక్క గోవర్ధన్ రెడ్డి గారు ఆకాంక్షించారు. మరియు ఈ దారుణ దాడికి తగిన శిక్షలు కల్పించేందుకు సంబంధిత అధికారులపై ఒత్తిడి పెంచాలని సూచించారు.

# కేంద్ర నిర్ణయంపై ఆళ్ళ రామకృష్ణ ఆనందం..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :జాతి జన గణనలో కులగణన దేశవ్యాప్తంగా చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయాన్ని ప్రకటించడం అర్హనీయమని ఆలిండియా ఓ బి సి ఇంటర్నేషనల్ ఫోరం చైర్మన్ ఆళ్ల రామకృష్ణ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అన్ని పార్టీల మద్దతు కూడగట్టుకొని, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 42% బీసీ బిల్లులను ఆమోదిస్తూ తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని ఈ నెలలో 22 రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేసిన బీసీ ఆజాది జేఏసీ చైర్మన్, హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్ దీక్ష ఫలించింది అన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం కుల గణన చేపడతామని ప్రకటన విడుదల చేయడం గొప్ప పరిణామం అన్నారు. ఈ ఆమరణ నిరాహార దీక్షకు నేతృత్వం వహించిన ఆలిండియా ఓబీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ ఆళ్ల రామకృష్ణ హిందూ బీసీ మహాసభ కార్యవర్గానికి, బీసీ ఆజాది ఫెడరేషన్, రాష్ట్ర అంబేద్కర్ ఆజాది సంఘం, రజక రిజర్వేషన్ పోరాట సమితిలకు, వివిధ రాజకీయ పార్టీలు కుల సంఘాల బీసీ సంఘాల నాయకులు బత్తుల సిద్దేశ్వర పటేల్ కు సంఘీభావం తెలిపి నందుకు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం జాతి గణన లో కుల గణన చేస్తామని ప్రకటించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇదంతా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడికి తలొగ్గిన ఫలితంగానే బీసీలకు ఈ విజయం దక్కిందని అన్నారు. గతంలో సుప్రీంకోర్టులో కుల గణనపై తాను వాదనలు వినిపించినట్లు తెలిపారు. వీటన్నింటి ఫలితంగానే జన గణనలో కుల గణనకు కేంద్రం నడుంబిగించినట్లు ఆయన స్పష్టం చేశారు.

# ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిరక్షనే ప్రభుత్వ లక్ష్యం

## కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ఆరోగ్య పరిరక్షణకు ఓపెన్ జిమ్ లు ఎంతో దోహదపడతాయని, ప్రతి ఒక్కరికి ఆహ్లాదకరమైన ఆరోగ్యాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్, హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ అన్నారు. డివిజన్ పరిధిలోని ఇంద్రప్రస్త కాలనీ ఫేస్ 1లో ఇటీవల మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేసిన ఓపెన్ జిమ్ పనులను కార్పొరేటర్ సుజాత నాయక్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయడం వల్ల ప్రతినిత్యం ఉదయం సాయంకాలం వేళలో యువకులు, కాలనీవాసులు, వృద్ధుల ఆరోగ్యం పదులపరుచుకోవచ్చని అన్నారు. అనంతరం ఉద్యానవనంను పరిశీలించారు .కాలనీలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత డివిజన్లో కోట్లాది రూపాయలు మంజూరు చేయించి పనులను ముమ్మరంగా చేపట్టినట్లు తెలిపారు. డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ఏకైక లక్ష్యం అన్నారు ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు వేదరి యోగేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి ,నాగభూషణం, రామ్ రెడ్డి , గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ విద్యార్థుల మార్కుల ప్రభంజనం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీకృష్ణ నగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ విద్యార్థులైన ధరణి సత్య 560/600 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలిచాడు. ఆదిత్య 556 మార్కులను శ్రీ కావ్య 546 మార్కులను సాధించారు. అలాగే తెలుగులో 9 మంది విద్యార్థులు , హిందీలో ఐదు మంది విద్యార్థులు ఆంగ్లంలో 13 మంది విద్యార్థులు గణితంలో ఐదు మంది విద్యార్థులు సైన్స్ లో ముగ్గురు విద్యార్థులు సోషల్ లో ఇద్దరు విద్యార్థులు %ూ%1 మార్కులను సాధించారు. పాఠశాల యాజమాన్యం శిరీష భవాని శంకర్ గారు విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# బీజేపీ మరింత బలోపేతంపై ప్రత్యేక దృష్టి

**గున్నాల సునీత శేఖర్ యాదవ్, రామంతాపూర్ డివిజన్ ఇన్ ఛార్జ్**



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీజేపీ రామంతాపూర్ డివిజన్ ఇన్ ఛార్జిగా, మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ని పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గున్నాల సునీత యాదవ్ మాట్లాడుతూ...రామంతాపూర్ లో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, బూత్ స్థాయి నుంచి మరింత పటిష్టవంతంగా బలోపేతం చేసేందుకు స్థానిక నాయకు లు సమిష్టిగా పని చేయాలని సూచించారు. ఈ సమావేశం లో రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండ శ్రీవాణి, డివిజన్ ప్రెసిడెంట్ సంతోష్ గుప్తా, జగన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలగిరి ఆర్టీవో కార్యాలయంలో సారధి పోర్టల్ ఆధునీకరణ-

# ఆర్టీవో కార్యాలయం ప్రారంభం

### రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తిరుమలగిరి ఆర్టీవో కార్యాలయంలో బుధవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా రాజ్యసభ సభ్యులు ఎం. అనిల్‌కుమార్‌యాదవ్,కంటోన్మేంట్ ఏమ్మెల్యే శ్రీగణేష్, రవాణా శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరి వికాస్ రాజ్, రవాణా శాఖ కమీషనర్ సరేంద్రమోహన్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,కంటోన్మేంట్ సి.ఈ.వో. ఇతర అధికారులు,ముఖ్య నేతలతోకల్సి ప్రత్యేకగా ఆర్టీవో కార్యాలయంలో సారధి పోర్టల్‌ను, నూతనంగా ఆధునీకరించిన తిరుమలగిరి ఆర్టీవో కార్యాలయాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో పరివాహన్ సారధి అనే పోర్టల్‌ను కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని,దేశంల ఇప్పటికే 28 రాష్ట్రాలు ఈపోర్టల్‌ను అమలు చేస్తుందన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తర్వాత సారధి పోర్టల్‌పై నిర్ణయం తీసుకుని ప్రారంభించడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా రవాణా పరమైన మార్పులు, నిర్ణయాలు,వాహనాల సమాచారం, రవాణా శాఖకు సంబంధించిన మొత్తం సమాచారం మన దగ్గర తెలుసుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి రోజు కనీసం 20 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, వందలాది మంది అంగ వైకల్యంకు గురిఅవుతున్నారని,రోడ్డు మాసోత్సవాలద్వారా రోడ్డు భద్రత కార్యక్రమాలను చేపట్టి, రోడ్డు భద్రతపై తగిన అవగాహన కల్పించి,ప్రాణాలు కాపాడేలా స్కూల్ స్థాయినుంచి కార్యక్రమాలు చేట్టడం జరుగుతుందన్నారు. రోడ్డు సెఫ్ట్ ఆవేర్‌నెస్ పార్కులను ఏర్పాటు చేస్తున్నామని,ప్రతి పాఠశాలలో స్కూల్ ట్రాఫిక్ ఆవేర్‌నెస్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని,రోడ్డు నిబంధలను పాటించకపోతే,వారి లైసెన్స్‌లను రద్దు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ మరో ఢిల్లీ కావద్దని అక్కడ కాలుష్యంవల్ల ప్రజలు ఇబ్బందులకు గురిఅవుతున్నారని,దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొట్ట మొదటగా ఈవీ-పాలసీని తీసుకువచ్చామని ఆయన చెప్పారు. రవాణా శాఖ సేవలను ఆన్‌లైన్‌ద్వారా అందించి మధ్యవర్తి లేకుండా పారదర్శకంగా పరిపాలనను అందిస్తున్నామని,తెలంగాణను రోడ్డు ప్రమాదాల రహిత తెలంగాణ రాష్ట్రంగా మార్చేందుకు తమవంతు కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా అగ్నివీర్‌లకు లైసెన్స్‌లతోపాటు హెల్మేట్‌లను అందజేశారు.

## పదవి విరమణ పొందిన రెవెన్యూ అధికారులను ప్రత్యేకంగా అభినందించిన కలెక్టర్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నిబద్ధత,కష్టపడి పనిచేసేతత్వంతో పనిచేసే అధికారులు చిరస్థాయిగా ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని,రెవెన్యూ అధికారులు ప్రసూనాంబ,మహ్మద్ జహీరుద్దీనఆశోక్‌కుమార్‌లు అందించిన సేవలు అమోఘమని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మదిరంలో రెవెన్యూ శాఖలో పనిచేసి పదవి విరమణ పొందిన కె. ప్రసూనాంబ,మహ్మద్ జహురుద్దీన్,ఎస్. ఆశోక్ రెవెన్యూ అధికారులు మూడు నుంచి నాలుగు దశాబ్దాలుగా రెవెన్యూ శాఖలో వివిధ హోదాల్లో నిబద్ధత,కష్టపడి పనిచేసే తత్వంతో పనిచేస్తూ విలువైన సేవలు అందించారని ఆయన కొనియాడారు. రెవెన్యూకు సంబంధించిన పలు అంశాలకు సంబంధించిన అత్యంత ప్రాధాన్యత పనులకు సంబంధించి బాధ్యతాయుతంగా ఒకక కమిట్‌మెంట్‌తో అనుకున్న సమయానికి ముందే చేయడం ఎంతో సంతోషదాయకమైందన్నారు. జిల్లాలో రెవెన్యూకు సంబంధించిన,అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నిలు,పలు పరీక్షలను ఎంతో దిగ్విజయంగా చేపట్టి,బాధ్యతాయుతంగా పనిచేసే అధికారులు పదవీ విరమణ పొందడం ఎంతో బాధగా ఉందని, ప్రతి ఉద్యోగికి రిటైర్‌మెంట్ తప్పదని,వారు అందించిన సేవలు ఎంతో ఆమోఘమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పదవీ విరమణ పొందిన రెవెన్యూ అధికారులను శాలువాకప్పి ఘనంగా సత్కరించి,మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి,డి.ఆర్.ఓ. వెంకటాచారి, ఆర్డీవోలు కె. రామకృష్ణ, పి. సాయిరాం,జిల్లా అధికారులు,అన్ని మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.



## కాప్రా డివిజన్‌లో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ పర్యటన



కాప్రా, మేజర్ న్యూస్ : కాప్రా డివిజన్ లో బుధవారం జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణితో కలిసి పర్యటించారు. కార్పొరేటర్ శ్రీ స్వర్ణరాజ్ శివమణి తమ డివిజన్ లోని భాస్కర్ రావ్ నగర్ లో అంతర్గత రోడ్ల ఏర్పాటు, సైనిక్ పురి పార్క్ లో టాయిలెట్ల నిర్మాణం, హైటెన్షన్ లైన్ రోడ్ లో స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణం, కంది గూడ, శ్రీచక్ర కాలనీ, ఎన్ ఆర్ ఐ కాలనీలలో అంతర్గత రోడ్లు,షిరిడి కాలనీలో అంతర్గత సి సి రోడ్ల నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే సియస్ నగర్ లో పూర్తయిన పార్క్ సుందరీకరణ పనుల ను, మల్లికార్జుననగర్ లోని పూర్తయిన అంతర్గత సి సి రోడ్ల నిర్మాణ పనులనువారు పరిశీలించారు. తమ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఈ సందర్బంగా మల్లికార్జున నగర్ కాలనీ రెసిడెన్షియల్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ సందర్బంగా జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడు తూ... కాప్రా డివిజన్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ... డివిజన్ లోని కాలనీలు, బస్తీల అభివృద్ధి పనులకు నిధుల మంజూరు అడిగిన వెంటనే జెడ్ సీ ప్రత్యక్షంగా పరిశీలించి నిధుల మంజూ రు చేయిస్తున్నారని తెలిపా రు.తమ డివిజన్ లోని సీఆర్ ఎంపీ రోడ్ల అభివృద్ధి చేయుటకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమీషనర్ జగన్, ఈఈ నాగేందర్ నాయక్, డీఈ బాలకృష్ణ, యుబీడీ మేనేజర్ లోకేష్, ఏఎంహెచ్ ఓ, శానిటేషన్ సిబ్బంది, కాలనీల ప్రతినిధు లు పాల్గొన్నారు

## ప్రమాదకరంగా దెబ్బతిన్న మ్యాన్‌హోల్

### వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్న జనం



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో ఓ మ్యాన్‌హోల్ పగిలి ప్రమాదకరంగా మారింది. దీనికి వెంటనే మరమ్మతు చేపట్టాలని కాలనీ వాసులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. వివరాలలోకి వెళితే...మధురానగర్ కాలనీ ఎఫ్ బ్లాకులో (ఎఫ్-37 వద్ద) మ్యాన్‌హోల్ పగిలి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఇలాగే వదిలేస్తే ఎవరైనా ఈ దారిలో చూసుకోకుండా వెళితే ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది. అందువల్ల వీలైనంత త్వరంగా సంబంధిత హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ వర్క్స్ అండ్ సీవరేజీ బోర్డు అధికారులు వీలైనంత త్వరగా దీనిని మార్చి దీని స్థానంలో కొత్త మ్యాన్‌హోల్ వేయడమో, లేదా దీనికి మరమ్మతులు చేపట్టడమో చేయాలని స్థానికులు, కాలనీ అసోసియేషన్ నేతలు కోరుతున్నారు.

### సారూ...వాటర్ పైప్ లైన్

## లీకేజీలు సవరించరూ...!



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్ గూడ దర్గా నుంచి సాయినాథాపురం వెళ్ళే మెయిన్ రోడ్డు లో వాటర్ పైప్ లైన్ లీకేజీల కారణంగా రోడ్డు అంతా గుంతలు పడి పూర్తిగా పాడై పోయిం ది. గత నెల రోజులుగా కొనసాగు తున్న వాటర్ లీకేజీల వల్ల తాగు నీరు వృాఎథా గా రోడ్ పైకి చేరుతుంది. అసలే ప్రధాన రహ దారి కావడంతో వాహనాలు రద్దీ అధికంగా ఉండటంతో పాటు వాటర్ లీకేజీలతో ఈ రోడ్డు కాస్తా కంకర తేలి, గుంతలు పడింది. దీంతో ఈ రోడ్డుపై ప్రయాణం అంటే వాహన దారులు, పాదచారులు హడలెత్తుతున్నా రు. వాటర్ లీకేజీలు సవరించాలని స్థానికులు పలు మార్లు సైనిక్ పురి జలమండలి అధికా రుల దృాఎష్టికి తీసుకుని వెళ్ళినా ఫలితం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు వాటర్ లీకేజీలు, రోడ్డు మరమ్మతులు పూర్తి చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## సనత్ నగర్ పోలీసుల సత్వర స్పందన

### తల్లిదండ్రుల వద్దకు చేరిన బాలిక



సనత్ నగర్,మేజర్ న్యూస్: తమ కుమార్తె తప్పిపోయిందని తల్లిదండ్రులు చేసిన ఫిర్యాదుపై సనత్ నగర్ పోలీసులు సత్వరమే స్పందించారు.బాలిక ఆచూకీని కనుగొని వారికి అప్పగించారు.దీంతో ఆ తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే నారాయణపేటలోని దామరగిద్దకు చెందిన లక్ష్మయ్య దంపతులు ఉపాధి నిమిత్తం నగరానికి వచ్చారు.మోతినగర్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు.వారి కూతురు అంజమ్మ (7) ఎర్రగడ్డలో సోమవారం తప్పిపోయింది.బాలిక కోసం వెతికినా ప్రయోజనం లేకపోవడంతో లక్ష్మయ్య దంపతులు సనత్ నగర్ పోలీసులకు బుధవారం ఫిర్యాదు చేశారు.వారి ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు గంటల వ్యవధిలోనే బాలిక ఆచూకీ కనుగొన్నారు.తనని తల్లిదండ్రులకు అప్పగించారు.పోలీసుల సత్వర స్పందన పట్ల వారు హర్షం వ్యక్తం చేసి ధన్యవాదాలు తెలియజేశారు.

# జాన్సన్ గ్రామర్ స్కూల్ కుంట్లూర్ పదో తరగతి బోర్డు ఫలితాల్లో విజయఢంకా



ఖైరతాబాద్ మెజార్ న్యూస్ : హైదరాబాద్ నగర శివార్లలో ఉన్న అత్యంత విశ్వసనీయ విద్యాసంస్థలలో ఒకటైన జాన్సన్ గ్రామర్ స్కూల్ %-% కుంట్లూర్ ఐ సి ఎస్ ఈ బోర్డు నిర్వహించిన పదోతరగతి (2024) పరీక్షల ఫలితాల్లో తన విద్యా పరంగా ఉన్నత ప్రమాణాలను మరోసారి నిరూపించింది. విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించడం ద్వారా ఈ పాఠశాల 100 శాతం విజయన్ని నమోదు చేసింది. ఈ ఫలితాలను ఐసిఎస్ఈ బోర్డు ఈ రోజు అధికారికంగా విడుదల చేసింది. ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 277 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. అందరూ విజయవంతంగా ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఈ విజయాలలో 79 మంది విద్యార్థులు 90 శాతం కన్నా ఎక్కువ మార్కులు పొందగా, 26 మంది విద్యార్థులు 95 శాతం మార్కులను అధిగమించారు. ఈ విజయవంతమైన ఫలితాలు జాన్సన్ గ్రామర్ స్కూల్ విద్యా విధానానికి, క్రమశిక్షణకు, బోధనా నాణ్యతకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తున్నాయి. అత్యధిక మార్కులు సాధించినవారు మాస్టర్ పరక్షర అక్షజ్ 98.6 శాతం మాస్టర్ భువనగిరి నిహాల్ కృష్ణ తేజ్ 98.2 శాతంమాస్టర్ నిహార్ కుందూరు 98 శాతం మాస్టర్ శ్రేయాస్ మాటం 97.6 శాతం మాస్టర్ శ్రియాంష్ రెడ్డి నారాయణ్ 97.2 శాతం తో ఉత్తీర్ణత సాధించారు పాఠశాల విద్యార్థుల ఈ అద్భుత విజయాలపై పాఠశాల చైర్మన్ డాక్టర్ మల్లికార్జున్ రావు గారు హర్షం వ్యక్తం చేశారు. "ఈ ఫలితాలు మా విద్యార్థుల కృషికి, ఉపాధ్యాయుల నిబద్ధతకు, తల్లిదండ్రుల నిస్వార్థ మద్దతుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. విద్య అంటే మార్కులే కాదు, జీవితానికి దోహదపడే విలువలతో కూడిన బోధన. మేము మా విద్యార్థుల్లో ఆ విలువలను నాటేందుకు కృషి చేస్తున్నాం. ఈ రోజు వచ్చిన ఫలితాలు మాకు మరింత బలాన్ని ఇస్తున్నాయి," అని ఆయన తెలిపారు.

అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, "ప్రతి విద్యార్థి ప్రయాణం వెనుక ఎంతో ఓర్పు, పట్టుదల, ప్రోత్సాహం ఉంటాయి. మా టీచింగ్ ఫాకల్టీ సమర్థతకు, విద్యార్థుల పట్టుదలకు ఇది నిదర్శనం. రాబోయే సంవత్సరాల్లో కూడా ఇదే స్థాయిలో ఫలితాలు సాధించేందుకు కట్టుబడి ఉన్నాం" అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు హర్షాతిరేకంతో:

పదోతరగతి ఫలితాలు విడుదలైన అనంతరం పాఠశాల ఆవరణలో తల్లిదండ్రుల ఆనందోత్సాహం మిన్నంటింది. "మా పిల్లలు సాధించిన విజయాన్ని చూసి మేము గర్వపడుతున్నాం. ఈ విజయం వెనుక పాఠశాల నిర్వాహకుల పాత్ర మరచిపోలేము," అని అన్నారు

ఫలితాల అనంతరం మాస్టర్ అక్షజ్ మాట్లాడుతూ తన విజయాన్ని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అంకితం చేశాడు. "ఎప్పటికప్పుడు మా మీద నమ్మకం ఉంచి ప్రోత్సహించినందుకు నా టీచర్లకు కృతజ్ఞతలు. నాకు ఇప్పుడు స్వల్ప విశ్రాంతి అవసరం, ఆ తర్వాత ఇంటర్మీడియట్‌లో కూడా ఇదే స్థాయిలో ప్రతిభ కనబరిచేందుకు

సిద్ధమవుతున్నాను," అని అన్నారు. ఈ విధంగా జాన్సన్ గ్రామర్ స్కూల్ %-% కుంట్లూర్ విద్యార్థులు సాధించిన ఈ విజయాలు విద్యా రంగంలో నూతన ప్రేరణకు దారితీస్తున్నాయి. నగరంలో ఉన్న ఇతర పాఠశాలలకు ఇది ఒక మార్గదర్శకంగా నిలుస్తుందన్నది నిపుణుల అభిప్రాయం.

# సత్తా చాటిన శ్రీ సరస్వతి పాఠశాల విద్యార్థులు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బంజారాహిల్స్‌రోడ్ నెం. 10లోని శ్రీ సరస్వతి పాఠశాల విద్యార్థులు బుధవారం వెలువడిన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో సత్తా చాటారు. ఈ సందర్భంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు స్కూల్ చైర్మన్ రామ సుబ్బయ్య ఘనంగా సత్కరించారు. వరలక్ష్మి 577 మార్కులతో టాపర్‌గా నిలిచింది. మొత్తం 87 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 85 మంది ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు. ప్రతియేటా తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తుండటంతో తమకు ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# అభివృద్ధి పనులు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : అడిక్‌మెట్ డివిజన్‌లోని స్ట్రీట్ నెంబర్20లో పైప్‌లైన్ పనులను ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్‌నేతలు పాల్గొన్నారు.

# 93 శాతం ఎన్‌ఎస్టీ రెండవ సంవత్సరం విద్యార్థులకు శిక్షణ అవకాశాలు

ఖైరతాబాద్ మెజార్ న్యూస్ : రిషిహుడ్ విశ్వవిద్యాలయంలోని న్యూటన్ సాంకేతిక పాఠశాల (ఎన్‌ఎస్టీ) విద్యార్థులు దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సాంకేతిక సంస్థలలో ఘన విజయాన్ని సాధించారు. కంప్యూటర్ శాస్త్రం మరియు యాంత్రిక బుద్ధి శాఖలో చదువుతున్న రెండవ సంవత్సరం విద్యార్థుల్లో తొమ్మిది త్రైమాన శాతం మంది రేజర్ పే, సర్వమ్ యాంత్రిక బుద్ధి, జూమ్ కార్, అలెన్ డిజిటల్, ఫిజిక్స్ వాలా వంటి ప్రైవేటు సంస్థలతో పాటు, రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఒ) వంటి ప్రభుత్వ రంగ సంస్థలలో ప్రతిష్టాత్మక శిక్షణ అవకాశాలు పొందడం విశేషం. ఇందులో ఒక పావు శాతం విద్యార్థులు ఇప్పటికే రెండేళ్లలో రెండు శిక్షణల్ని పూర్తిచేయడం ద్వారా దేశంలోని సాధారణ అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కంటే ముందడుగు వేయగలిగారు. డిఆర్‌డిఒలో అమన్ కుమార్ మానవసదృశ్య యంత్రానికి దర్శన వ్యవస్థ రూపకల్పన చేస్తుండగా, రేజర్ పేలో ఉదిత యాంత్రిక బుద్ధి ఆధారంగా లోపలి ఉపకరణాన్ని అభివృద్ధి చేస్తోందిబీ అదే సమయంలో సర్వమ్ యాంత్రిక బుద్ధిలో రచిత్ కుమార్ ప్రముఖ కంపెనీల వినియోగదారుల ఇంటర్‌ఫేస్ డిజైన్‌లో కృషి చేస్తున్నాడు. విద్యార్థులు రక్షణ, ఆర్థిక సాంకేతికత, డిజిటల్ మార్కెటింగ్, తయారీ, విద్యా రంగాలలో నలభై ఏడు ప్రముఖ సంస్థలలో శిక్షణ పొందుతున్నారు. ఎన్‌ఎస్టీలో విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న సిద్ధాంతాలను పరిశ్రమలకు అన్వయించుకునేలా ప్రోత్సాహం అందించబడుతూ, మొదటి సంవత్సరం నుంచే శిక్షణ ప్రారంభించే అవకాశాన్ని కల్పించడం దీని

Newton School of Technology

ప్రత్యేకత. "వాస్తవ పరిశ్రమ అనుభవాలను విద్యలో భాగం చేయడం ద్వారా విద్యార్థులకు ఉద్యోగంతో పాటు నైపుణ్యం కూడా కల్పించడం మా లక్ష్యం. రెండవ సంవత్సరం నుంచే శిక్షణ అవకాశాల్ని అందించడం మా విధానం ఫలితంగా ఏర్పడిన విజయానికి నిదర్శనం," అని సంస్థ సహ వ్యవస్థాపకుడు సిద్ధార్థ్ మహేశ్వరి తెలిపారు. పరిశ్రమ అనుగుణమైన పాఠ్యాంశం, ఆచరణాత్మక అభ్యాసం, స్పష్టమైన దిశానిర్దేశం వంటివి ఎన్‌ఎస్టీ విద్యార్థుల్ని చదువు ముగిసేలోపు ఉద్యోగ నిపుణులుగా తీర్చిదిద్దుతున్నాయి. ఈ మార్గదర్శకం విజయవంతమవుతున్న నేపథ్యంలో బెంగళూరులో కొత్త శాఖ ప్రారంభిస్తూ, మరిన్ని యువ ఆవిష్కర్తల్ని దేశానికి అందించాలన్న సంకల్పంతో సంస్థ తన చర్యలను విస్తరిస్తోంది.

# నివాళులర్పించిన మాజీ కార్పొరేటర్లు



కాప్రా, మేజర్ న్యూస్: మహాత్మ బసవేశ్వర స్వామి 892 వ జయంతిని మౌలాలి మీర్పేట్ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. బసవేశ్వరుని విగ్రహానికి మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి, పావని మణిపాల్ రెడ్డి చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, ఉపాధ్యక్షులు గంప కృాఎష్ణ, యావపురం రవి లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

# పది ఫలితాల్లో ప్రతిభ చాటిన హయత్ నగర్ గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులు





హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ పాఠశాలలో మొత్తం 153 మంది విద్యార్థులకు 105 మంది విద్యార్థులు టెన్త్ ఫలితాల్లో పాసవగా మొత్తం 68.63 శాతం పాస్ అయినట్లు తెలిపారు. తెలుగు మీడియం లో 54.5% విద్యార్థులు పాస్ అవగా, ఇంగ్లీష్ మీడియం లో 93.27% విద్యార్థులు పాసయ్యారని పేర్కొన్నారు. ఇంగ్లీష్ మీడియం లో రవి కిరణ్ 528, శివ చరణ్ 527, ఓంకార్ 510 మార్కులతో టాప్ లో నిలిచారని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు.

# మజ్జిగ మంచి నీళ్లు పంపిణీ



అక్షయ తృాఎతీయను పురస్కరించుకుని శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక కార్యదర్శి పాలపర్తి సంధ్యారాణి మజ్జిగ ,మంచి నీళ్ళు ప్యాకెట్న్ని శృాఎంగేరి శంకర మఠం లో పంచిపెట్టారు. ఏప్రిల్ నెల అంతా ప్రతిరోజు మజ్జిగని వివిధ ప్రాంతాల్లో పంచామని, మజ్జిగ వితరణ కు దాతలు తమ వంతు సహకారం అందించారని, వారి సహకారంతో నెల రోజుల్లో 1000 మందికి పంచగలిగానని,మే నెలలో ఇంకా తీవ్రమైన ఎండలు ఉంటాయి కనుక ఇంకా కొంచం ఎక్కువ మందికి మజ్జిగ వితరణ చేయదల్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రమణ,చంద్రశేఖర్,శైలజ,అనురాధ తదితరులు పాల్గొన్నారు.

**: ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# వివిధ శుభకార్యాల వేడుకల్లో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : వివిధ ప్రాంతాలలో జరిగిన వివిధ శుభకార్యాల వేడుకలు, నూతన గృాఎహప్రవేశ వేడుకలు, వివాహ వేడుకల్లో బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాహ వేడుకలో నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్‌లో సత్తా చాటిన శ్రీ ఆదిత్య విద్యార్థులు

## 5 వందలకు పైగా మార్కులు సాధించిన 41 మంది విద్యార్థులు

## అభినందించిన శ్రీ ఆదిత్య చైర్మన్ కె.ఎస్.వి సుధాకర్



వనస్థలిపురం,మేర్‌న్యూస్ఃతెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో వనస్థలిపురం హిల్ కాలనీలోని శ్రీ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు తమ సత్తాచాటారు. 572 మార్కులతో శ్రీజారెడ్డి, 564 మార్కులతో యశ్వంత్, 563 మార్కులతో ప్రజ్వల్, 562 మార్కులతో అమృత, 560 మార్కులతో హన్సిక, వాగిస్‌లు విజయ దుందుభి మోగించారు. పాఠశాలకు చెందిన మొత్తం 41 మంది విద్యార్థులు 5వందలకు పైగా మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తు విద్యార్థులను ఉత్తములుగా తీర్చి దిద్దాలనే సంకల్పంతో శ్రీ ఆదిత్య ఆధ్యాపక బృందం ముందుకు సాగుతుందని, అందులో భాగంగానే పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించ గలిగారని శ్రీ ఆదిత్య చైర్మన్ కె.ఎస్.వి సుధాకర్ పేర్కొన్నారు. ఇష్టంతో కష్టపడి చదివితే ఏదైనా సాధ్యమేనని ఆ దిశగా విద్యార్థులు మందుకు సాగాలని, భవిష్యత్తులో ఉత్తమ పౌరులలుగా ఎదిగి తల్లిదండ్రులు, గురువులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన సూచించారు.

# దేశ వ్యాప్తంగా జన గణనతో పాటు కుల గణన చేపట్టేందుకు నిర్ణయం తీసుకోవడం హర్షణీయం

## బిసి జన చైతన్య వేదిక అద్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃదేశ వ్యాప్తంగా జన గణనతో పాటు కుల గణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోడం హర్షణీయమని బిసి జన చైతన్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ తెలిపారు. దేశంలో 90 శాతం ఉన్న పేద వర్గాలకు వనరుల్లో, సంపదలో వాటా దక్కాలన్న బడుగుల బలమైన డిమాండ్ తో కుల గణన చేపట్టేందుకు ప్రభుత్వం ముందుకు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం, బిసిల సంక్షేమం కోసం ప్రజా పార్టీ, బిసి జన చైతన్య వేదిక తదితర బిసి సంఘాల నాయకుల పోరా టాలు, ఆంధోళనలను కేంద్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని మంచి నిర్ణయం తీసు కోవడం సంతోషదాయకమన్నారు. కేంద్ర ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకో వాలని ఈ సందర్భంగా డాక్టర్ అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు.

# మహాత్ములను స్మరించుకుందాం – వారు చూపిన సన్మార్గంలో ముందుకు సాగుదాం

## మహాత్మా బసవేసర స్వామి జయంతి సందర్భంలో కొలిశెట్టి సంజయ్‌కుమార్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమహాత్మా బసవేశ్వర స్వామి వారి 892వ జయంతి సందర్భంగా వనస్థలిపురం రైతు బజార్‌వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్ఫూర్తి సేవా సమితి అద్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ పాల్గొని మహాత్మా బసవేశ్వర విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మంచి సమాజ నిర్మాణం కోసం మార్గదర్శకం చేసిన మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కొలిశెట్టి సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. మహనీయులను స్మరించుకోవడం, వారు చూపిన మార్గంలో పయనించడం, సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావడం ద్వారా ప్రతి ఒక్కరు ఉత్తములుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దీపావళి శ్రావణ్‌కుమార్, ప్రభాకర్,చంద్రప్ప, వీరప్ప, సంతోష్, గోల్డెన్ ఫీట్ డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ లగ్గొని శ్రీధర్‌గౌడ్, దీపావళి సందీప్, దీపావళి శ్రీ కాంత్ తదితరులు పాల్గొన్నారు.





శ్రీశ్రీజయంతి మహాకవి శ్రీశ్రీ 115వ జయంతిసభ సుందరయ్యవిజ్ఞాన కేంద్రం బాగ్‌లింగంపల్లిలో జరిగింది.తెలంగాణ ప్రజాసాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఈ సభ జరిగింది.ఈ సభలో భూపతి వెంకటేశ్వర్లు,బాలకృష్ణ, జి.నరేశ్, విజయ్‌కుమార్, పొన్నం రాజయ్యగౌడ్,ఓయూ విద్యార్థులు పాల్గొన్నారు.

**–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**





ఆర్టీసీ కుషాయిగూడ డిపోకు చెందిన ఉద్యోగులు గోపాల్ యాదవ్, మహేందర్ రెడ్డిల పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ హజరై వారికి శుభాభినందనలు తెలిపారు.

**–(మల్కాజిగిరి, మేజర్ న్యూస్):**

# పదవ తరగతి పరీక్షల్లో నాంపల్లి జోన్‌లో 90.22 శాతం ఉత్తీర్ణతను సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు - బి. వేంకటేశ్వర్లు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలో ఈసారి నాంపల్లి జోన్ పరిధిలో 90.22శాతం ఫలితాలను సాధించి, ప్రభుత్వ పాఠ శాలల పేరు,ప్రతిష్టల ను,త ల్లిదండ్రుల ప్రతిష్టను కూడ నిలబెట్టారని నాంపల్లి జోన్ డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ బానోతు వేంకటేశ్వర్లు తెలిపారు. బుధవార ం నాంపల్లి జోన్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బి. వేంకటేశ్వర్లు మాట్లాడుతూ నాంపల్లి జోన్ పరిధిలో 15 పభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయని,ఇదే పాఠశాలలనుంచి ఈసారి మొత్తం 409 మంది విద్యార్థిని,విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని,వారిలో 369 మంది ఉత్తీర్ణులయ్యారని,మొత్తం 90.22 శాతం మేరకు ఉత్తీర్ణత సాధించారని ఆయన పేర్కొన్నారు. ఈసారి నాంపల్లి ప్రభుత్వ బాలికల,నయాబజార్ హైస్కూల్,ఆలియా జి.బి.హెచ్.ఎస్.నయాబజార్ హైస్కూల్,జి.ఎం.హెచ్.ఎస్. ఆలియా ఎల్.బి. స్టేడియం ఏదురుగానున్న ప్రభుత్వ పాఠశాలల్లో 100 శాతం విద్యార్థిని,విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ఆయన పేర్కొన్నారు. సుల్తాన్‌బజార్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల స్కూల్ టాపర్‌గా ఇష్రాత్ పర్వీన్ అత్యధికంగా 539 మార్కులను సాధించారని బి.వేంకటేశ్వర్లు తెలిపారు. నాంపల్లి జోన్ పరిధిలో 90.22 శాతం ఫలితాలను సాధించడంలో ఎంతో కృషి చేసిన వారందరికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు డిప్యూటీ ఏడ్యుకేషనల్ ఆఫీసర్ బానోతు వేంకటేశ్వర్లు తెలిపారు.

# బసవేశ్వరా మహారాజ్‌కు ఘన నివాళులర్పించిన–రామ్ ప్రదీప్



కాప్రా, మేజర్ న్యూస్: బసవేశ్వరా మహారాజ్ జయంతి సందర్భంగా మీర్పేట్ హెచ్ బీ కాలనీ బీజేపీ డివిజన్ అధ్యక్షులు రామ్ ప్రదీప్ మునుగంటి ఆయన విగ్రహానికి వూలవమాల వేసి ఘనంగా ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బసవేశ్వరుడు సమాజంలో కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది అని, లింగాయత ధర్మం స్థాపించారని తెలిపారు

# 'పది' ఫలితాలలో మెరిసిన 'సమంత'

## 558/600 మార్కులు సాధించిన 'సమంత'

## విద్యార్థినిని అభినందించిన బీఆర్ఎస్ నేత జోగు శ్రీనివాస్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వినాయక్ నగర్ కు చెందిన బరిసె.సంపత్ ప్రథమ కుమార్తె బరిసె.సమంత ధీన్ దయాళ్ నగర్ లోని సెంట్ మార్క్స్ గ్రామర్ స్కూల్ లో పదవ తరగతి చదివింది.బుధవారం వెలువడిన 10 వ తరగతి (ఎస్ఎస్ సీ) పరీక్ష ఫలితాలలో సమంత 558/600 (9.7 గ్రేడ్) మార్కులతో ప్రథమ శ్రేణిలో పాసైంది. 9.7 గ్రేడ్ తో అత్యుత్తమ ప్రతిభను చాటిన విద్యార్థిని సమంతను బీఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ జాయింట్ సెక్రటరీ జోగు శ్రీనివాస్ శాలువాతో సన్మానించి, స్వీట్ తిని పించి శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జోగు శ్రీనివాస్ మాట్లాడుతూ.. తమ ప్రాంతానికి చెందిన సమంత పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మంచి మార్కుల తో ఉత్తీర్ణత సాధించడం తమ అందరికీ ఎంతో సంతోషంగా ఉందన్నారు. సమంత చదువు పట్ల మరింత మక్కువ పెంచుకుని, భవిష్యత్ లో బాగా చదివి, చదివిన కళాశా లకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షిస్తూ ఆ చిన్నారికి తన దీవెనలు అందించారు.

# ఘనంగా ఐహెచ్‌ఎం వార్షిక అవార్డుల వేడుక





హైదరాబాద్, మేజర్ న్యూస్,(సిటీ ప్రతినిధి): ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్, హైదరాబాద్ (ఐహెచ్‌ఎం-హైదరాబాద్)2024-25 విద్యా సంవత్సరానికి వార్షిక అవార్డుల వేడుకను ఘనంగా నిర్వహించింది. ఈ ఇనిస్టిట్యూట్ కేంద్ర ప్రభుత్వ పర్యాటక శాఖకు చెందినది. ఈ సంస్థ 39వ వార్షిక పత్రిక 'కాకిల్' ముఖ్య అతిధులు ఆవిష్కరించారు.ఈ సంచికను'ఆహారం, ఆధ్యాత్మికత' అనే అంశంపై రూపొందించారు. విద్యార్థుల సృజనాత్మకత, వార్షిక విజయాలు, ముఖ్య ఘట్టాలను పొందుపరచారు. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇస్కాన్ ఆధ్యాత్మిక గురువు ప్రద్యుమ్న కృష్ణ దాస్ మాట్లాడుతూ,వృత్తిగత, వ్యక్తిగత జీవితంలో సమతుల్యతను పాటించాలన్నారు. ఈ సందర్భంగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ - హైదరాబాద్ ప్రిన్సిపాల్ సంజయ్ ఠాకూర్ మాట్లాడుతూ,ఆతిథ్య రంగంలో భవిష్యత్తు నాయకులను తీర్చిదిద్దడానికి నిబద్ధతతో పని చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమం లో ఉస్మానియా మెడికల్ కాలేజ్ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారావు హెచ్ఆర్ఏటీఎస్ అధ్యక్షుడు, ఐహెచ్సీఎల్ డైరెక్టర్, తాజ్ కృష్ణ జీఎం పంకజ్ సంపత్, ఐటీసీ కాకతీయ జనరల్ మేనేజర్ అభిషేక్ మీనన్ పాల్గొన్నారు. యమునా రంగారావు ట్రోఫీ : ఇంటర్ కాలేజ్ స్పోర్ట్స్ మీట్ లో విజయం సాధించిన విద్యార్థులకు పురస్కారాలు ప్రదానం చేశారు. విజేతలకు యమునా రంగారావు స్వయంగా అవార్డులు అందించారు. నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన క్రీడాకారులు ఈ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొన్నారు. ఇంటర్ కాలేజియేట్ ఫ్లవర్ అరేంజ్మెంట్ పోటీలో విజేతలను సత్కరించారు.వీరి సృజనాత్మకత, ప్రతిభకు వేదికపై ఘనంగా అభినందనలు లభించాయి. ఈ పోటీలో ప్రొఫెషనల్ కేటగిరీలో పాల్గొన్న డాల్ఫిన్ హోటల్స్ విజేతగా నిలిచింది. రిట్జ్ కార్ల్టన్, నేపల్స్ లో ఉద్యోగాలు పొందిన ఇద్దరు విద్యార్థులను సన్మానించారు. దేశవ్యాప్తంగా ప్రముఖ హోటల్ సంస్థలలో మేనేజ్మెంట్ ట్రైనీలుగా ఎంపికైన 60 మందికి పైగా విద్యార్థులు,క్యూఎస్ఆర్, ఎఫ్ఎంసీజీ , ఫ్యాషన్, జ్యువెలరీ రిటైల్, కో-వర్కింగ్ స్పేసెస్,ఎయిర్పోర్ట్ అవుట్లెట్లు, హోటల్ అగ్రిగేటర్లు, కార్పొరేట్ క్యాటరింగ్, ఫెసిలిటీ మేనేజ్మెంట్ తదితర రంగాల్లో ఉద్యోగాలు పొందిన 100 మందికి పైగా విద్యార్థులను ఈ వేడుకలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హోటల్ అబోడ్ గ్రూప్ జనరల్ మేనేజర్ శైలేష్ మాథుర్, తాజ్ కృష్ణ, తాజ్ డెక్కన్ హెచ్ఆర్ డైరెక్టర్ శ్రీనివాస్ ఇందుకొరి, ఐటీసీ కాకతీయ ఎల్, డీ మేనేజర్ ఆర్నాల్డ్ లోబో, చెన్నై అమృత ప్రిన్సిపాల్ టీ చంద్రమోహన్, చెన్నై అమృత ఫ్యాకల్టీ



(ఐహెచ్‌ఎం పూర్వ విద్యార్థి) కారుణ్య తేజ తదితరులు పాల్గొన్నారు.

**అకడమిక్ అవార్డులు వివరాలు..**

శంభవి సింగ్ దేవ్ (అల్యూమిన్ 2024), థంగమ్ ఈ ఫిలిప్ అవార్డు - 1వ స్థానం (సౌత్ ఇండియా హోటల్స్, రెస్టారెంట్స్ అసోసియేషన్, చెన్నై), ఫైనల్ ఇయర్ అకామడిషన్ ఆపరేషన్స్ లో అత్యధిక మార్కులు - పనోరమా ఎంటర్ప్రైజెస్ బెంగుళూరు, 2023-24 ఫైనల్ ఇయర్ టాపర్, ఫైనల్ ఇయర్ ఫుడ్, బేవరేజ్ సర్వీసు లో అత్యధిక మార్కులు - వ్యవస్థాపక ప్రిన్సిపాల్ యమునా రంగారావు అవార్డు లభించింది. దీనిని యమునా రంగారావు అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డు,

తుషార్ అనేజా (అల్యూమినియం 2024), థంగమ్ ఈ ఫిలిప్ అవార్డు - 2వ స్థానం, 2023-24 ఫైనల్ ఇయర్ 2వ టాపర్,, ప్రెటి చౌహాన్ (బ్యాచ్ 2025)థంగమ్ ఈ ఫిలిప్ అవార్డు - 1వ స్థానం (2వ సంవత్సరం), 2023-24 2వ సంవత్సరం టాపర్, తలేరా గ్రూప్ రోలింగ్ ట్రోఫీ - రూమ్స్ డివిజన్ సబ్జెక్టుల్లో మొదటి స్థానం, మందారవు అచ్యుత సాయి కుమార్ (బ్యాచ్ 2025) -థంగమ్ ఈ ఫిలిప్ అవార్డు - 2వ స్థానం (2వ సంవత్సరం),2023-24 2వ సంవత్సరం 2వ టాపర్, సుభ్రనిల్ ధర్ (బ్యాచ్ 2026) - థంగమ్ ఈ ఫిలిప్ అవార్డు - 1వ స్థానం (మొదటి సంవత్సరం), 2023-24 మొదటి సంవత్సరం టాపర్, కుమారి రితికా (బ్యాచ్ 2026) - థంగమ్ ఈ ఫిలిప్ నగదు అవార్డు - 2వ స్థానం (మొదటి సంవత్సరం), 2023-24 మొదటి సంవత్సరం 2వ టాపర్, మేఘన భుతాడ - వెజిటేరియన్ కోర్సు అవార్డు, ఏ మనీషా (అల్యూమినియం,) 2023), 2022-23 ఫుడ్ పేటిస్సరీ కోర్స్ టాపర్, అన్మోల్ రోహిణి గుణవంత్ (అల్యూమినిమ్స్ 2023), 2022-23 ఫుడ్, పేటిస్సరీ కోర్స్ 2వ టాపర్, యమునా రంగారావు ట్రోఫీ : ఇంటర్-కాలేజ్ క్రీడల పోటీ, క్యారమ్ సింగిల్స్, విజేత : సుకృత్ (కలినరీ అకాడమీ) , రన్నర్ అప్: అనురాగ్ గౌతమ్ (ఐహెచ్‌ఎం హైదరాబాద్), క్యారమ్ డబుల్స్: విజేతలు: దనవత్ విష్ణు రాథోడ్ పునీత్ (ఐహెచ్‌ఎం శ్రీ శక్తి), రన్నర్ అప్: ఓం ఆదిత్య ప్రకాశ్, ఫయాజ్ మొహమ్మద్ (రెజెన్సీ కాలేజ్), చెస్: విజేత : ఎండీ యాసిర్ ఖాన్ (రెజెన్సీ కాలేజ్), రన్నర్ అప్: ఎం ముఖ్తానంద (చెన్నై అమృతాస్), టేబుల్ టెన్నిస్ సింగిల్స్, విజేత: వరద్ బాఢే (ఐహెచ్‌ఎం హైదరాబాద్), రన్నర్ అప్: సానికా జుయికర్ (ఐహెచ్‌ఎం హైదరాబాద్), ఇంటర్-కోలేజియట్ ఫ్లవర్ అరేంజ్మెంట్ పోటీ, ప్రొఫెషనల్ కేటగిరీ, విజేతలు: డాల్ఫిన్ హోటల్ - కే నాగరాజు, ఆలోక్ కుమార్ఫ్రీ స్టైల్, విజేత: హరి ఓం శుక్లా (ఐహెచ్‌ఎం హైదరాబాద్), రన్నర్ అప్: ప్రణవ్ గవాండే (ఐహెచ్‌ఎం హైదరాబాద్) 2వ రన్నర్ అప్: సారా ఆశిష్ రెడ్డి (చెన్నై అమృతా), ఫ్లవర్ డెకరేషన్,: విజేత: శివప్రసాద్ (రెజెన్సీ), రన్నర్ అప్: సుసన్ సారా సింగ్ (ఐహెచ్‌ఎం హైదరాబాద్) ,2వ రన్నర్ అప్: సరస్వతి బిర్వాకర్మా (రెజెన్సీ), ఇకెబానా: విజేత: టీ ముక్తేశ్వర్ (రెజెన్సీ) ,రన్నర్ అప్: సిద్ధార్థ్ (రెజెన్సీ), 2వ రన్నర్ అప్: సత్త్వికీ రే (ఐహెచ్‌ఎం హైదరాబాద్), బొకే విభాగం: విజేత: సునిధి నాయర్ (ఐహెచ్‌ఎం హైదరాబాద్), రన్నర్ అప్: మంతన్ బహదురే (సీఏఐ), 2వ రన్నర్ అప్: ఎండీ అబ్దుల్ అహద్ (ఐఐహెచ్‌ఎం), అన్సంగ్ హీరోస్ అవార్డ్స 2025, - ఎల్ రాజేష్ (లెక్చరర్) - ఎక్సెలెన్స్ ఇన్ అకడమిక్, - అర్పన్ రాయ్ (లెక్చరర్)-ఎక్సెలెన్స్ ఇన్ అకడమిక్ - దేవి ప్రేమ్ సాగర్ (యూడీసీ) ఎక్సెలెన్స్ ఇన్ అకడమిక్ సెక్షన్ , - అరుణ బాలా (రిసెప్షనిస్ట్) - ఎక్సెలెన్స్ ఇన్ ఫ్రంట్ ఆఫీస్

## పోలీసుల వాహన తనిఖీలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, మదర్ డెయిరీ వద్ద కుంట్లూర్ ప్రధాన రహదారిపై బుధవారం సాయంత్రం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఏసిపి కసిరెడ్డి, హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ సై ఎస్సై,రాజేశ్వర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల పత్రాలను చెక్ చేశారు. కార్యక్రమంలో పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనహిత ర్యాలీ



కాశ్మీర్లో ఉగ్రవాద దాడిని నిరసిస్తు జనహిత ఫ్రెండ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యములో ముషీరాబాద్ లోని గాంధీనగర్ డివిజన్ జవహర్ నగర్లో బస్తీదవాఖాన నించి సాయి సెక్యూరిటీ మీదిగ జనహిత గ్రౌండ్ గ్రౌండ్ లోపలివరకు నిరసన ర్యాలీ దోనేతి సత్యం అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీకి అసోసియేషన్ అధ్యక్షుడు మనోజ్ కుమార్ తోపాటు అసోసియేషన్ సభ్యులు రాజ్మోహన్, సాయిచంద్, డి.ఎస్.రెడీ, కృష్ణ, మైఖేల్, రవిమన్యు, శ్యామ్, దుర్గరాజ్ తోపాటు స్థానికులు జాషువా, ప్రవీణ్, మల్లేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## పది ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ





సనత్ నగర్,మేజర్ న్యూస్: పదో తరగతి ఫలితాల్లో సనత్ నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్) విద్యార్థులు ప్రతిభ చాటారు.పాఠశాలకు చెందిన తెలుగు మీడియం విద్యార్థులు ఎ.సాయికృతి 526 మార్కులతో స్కూల్ ఫస్ట్ రాగా, సరస్వతి 515 మార్కులను సాధించి స్కూల్ సెకండ్ ర్యాంకును సాధించింది.ఇంగ్లీష్ మీడియంకు చెందిన కె.ఇందు 540, ఎం.హాసిని 531, తుబా తస్నీమ్ 517 మార్కులను సాధించారు.అదే విధంగా మొత్తం పాఠశాల పాస్ శాతం 73శాతంగా ఉపాధ్యాయులు తెలిపారు.పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు,ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు.

## కళారాధన



నెలనెలా కళారాధన శీర్షికన సంగీత నృత్యప్రదర్శన రవీంద్రభారతిలో నిర్వహించారు.పల్లవి అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ పీబీ కృష్ణకుమారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.కూచిపూడి నృత్యగురువు పుచ్చ అన్నపూర్ణ లాస్యప్రణతి (లాస్య వర్తనం కూచిపూడి డాన్స్ స్కూల్ ,నగరం)శిష్యులచే కూచిపూడి నృత్యప్రదర్శన నిర్వహించారు.శ్రీలాస్య నృత్యాలయ అలకాపురి డైరెక్టర్ నృత్యగురువు టి.విశాఖ ప్రకాశ్ శిష్యులు నృత్యప్రదర్శన నిర్వహించారు.నృత్యగురువు నాట్యరత్న మాడభూషిణి రమణీ సిద్ధి (శ్రీరాధిక మ్యూజిక్ డ్యాన్స్ అకాడమీ చైతన్యపురి,వినాయక హిల్స్ బీఎన్‌రెడ్డి నగర్)ఈ వేడుకను నిర్వహించింది : ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్

## అమ్మవారి ఆలయంలో సన్మానం: ఘనాటే రాజు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30): చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో సామాజిక వేత్త గణాటే రాజుని ఆలయ పూజారి బుధవారం ఘనంగా సన్మానించారు. అక్షయ తృతీయ సందర్భంగా ఆలయంలో ఘనాటే రాజు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి గనాటే రాజును ఘనంగా సన్మానించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రతి అక్షయ తృతీయ నాడు చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారిని ప్రత్యేకంగా పూజలు నిర్వహిస్తానని గానాటే రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి చంద్ర ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో బసవేశ్వర జయంతి ఉత్సవాలు

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 30):మహాత్మ బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో గణపతి చించోలే ఆధ్వర్యంలో బసవేశ్వర జయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. బసవేశ్వర చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.

## శ్రీబసవ జయంతి



శ్రీబసవేశ్వరుని 892వ జయంతి వేడుకలు ట్యాంక్‌బండ్ బసవేశ్వర విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.వీరశైవ సమాజము సికింద్రాబాద్ ఈ వేడుకను నిర్వహించింది. కాంగ్రెస్ , బీఆర్ఎస్ , ఇతర అన్నిపార్టీల నేతలు ఈ వేడుకలో పాల్గొన్నారు. తెలంగాణ జాగృతి నుండి ఎమ్మెల్సీ కవిత హాజరయ్యారు. వకుళాభరణం మాజీ బీసీ కమిషన్ చైర్మెన్ పాల్గొన్నారు. మాడపు వీర మల్లేశ్, కోటగుండప్ప, బెత్తాల శ్రీనివాస్, ఎం.గౌరీశంకర్, ప్రేంకుమార్, శ్రీనివాస్, వీరేందర్, శివకుమార్, రమేశ్ , లింగం , ప్రభాకర్, చెన్నవీరప్పలు వీరశైవ సమాజం ప్రతినిధులు పాల్గొన్నారు. **-ముషీరాబాద్,మేజర్‌న్యూస్**